

బాధితుల్ని గాలికొదిలేసి.. నిందితుడి కుటుంబానికి పరామర్శనా?: జగన్‌పై లోకేష్ ఆగ్రహం


# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




నీట్ ప్రశ్నాపత్రం లీకేజీపై మౌనం ఎందుకు? కారణం చెప్పిన రాఘవ్ చద్దా


పచురణ: కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 150 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, శుక్రవారం 31-07-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## పంచాయతీ నిధుల పక్కదారిపై పూర్తి విచారణ జరపాలి




- పంచాయతీలకు కేంద్రం విడుదల చేస్తున్న నిధులను పక్కదారి పట్టిస్తున్నారన్న బండి సంజయ్
- నిబంధనలకు విరుద్ధంగా ఖర్చు చేయాలని సర్పంచులపై ఒత్తిళ్లు తెస్తున్నారని ఆరోపణ
- నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపించాలన్న బండి సంజయ్

తెలంగాణలోని గ్రామ పంచాయతీలకు కేంద్ర ఆర్థిక సంఘం విడుదల చేస్తున్న నిధుల - మిగతా 2 లో

# ‘2034 వరకు నేనే సీఎం’

## ఉపాధ్యాయులకు సీఎం రేవంత్ కీలక హామీ

- టీచర్ల సమస్యలు తన బాధ్యతన్న సీఎం
- విద్యార్థుల కోసం పోరాడాలని పిలుపు
- 55 రోజుల్లో 11 వేల మంది టీచర్లను నియమించామని వ్యాఖ్య
- ఆర్నెల్లకోసారి ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం
- ప్రతి నెల ఒకటో తేదీన జీతాల హామీ




విద్యాశాఖలో సంస్కరణలు చేపడుతున్న ప్రతిసారీ కొందరు ఉపాధ్యాయ సంఘాల నాయకులు తనపై విమర్శలు చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అయితే వారి సమస్యలను పరిష్కరించే బాధ్యత పూర్తిగా

## తెలంగాణకు ఆరెంజ్ అలర్ట్ ఆ జిల్లాల్లో అతి భారీ వర్షాలు!



- తెలంగాణలోని పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ
- ఉత్తర తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం
- ఏపీలో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్ష సూచన
- హైదరాబాద్‌లోనూ ఎడతెరిపి లేకుండా వర్షాలు పడతాయని అంచనా

తెలుగు రాష్ట్రాల్లో మరోసారి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ - మిగతా 2 లో

## ఇరాన్‌పై అమెరికా ప్రతీకార దాడులు మళ్లీ భగ్గుమన్న ఉద్రిక్తతలు

- తమ సైనిక స్థావరాలపై దాడికి యత్నించిన ఇరాన్‌పై అమెరికా ప్రతీకారం
- ఇరాన్‌లోని పలు ప్రాంతాలపై అమెరికా సైన్యం వైమానిక దాడులు
- జోర్డాన్‌లోని యూఎస్ స్థావరాలపై ఇరాన్ క్షిపణి దాడిని తిప్పికొట్టినట్లు వెల్లడి
- దాడులను ధ్రువీకరించిన అమెరికా సెంట్రల్ కమాండ్
- ఇరాన్‌పై నావికా దిగ్బంధనాన్ని కూడా కఠినతరం చేసిన అమెరికా



పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి. తమ సైనిక బలగాలపై ఇరాన్ దాడికి ప్రయత్నించిందన్న ఆరోపణలతో అమెరికా ప్రతీకార చర్యలకు దిగింది. ఇరాన్ లక్ష్యంగా కొత్త సైనిక దాడులను ప్రారంభించినట్లు ప్రకటించింది. కొన్ని నెలలుగా కొనసాగుతున్న సంఘర్షణలో - మిగతా 2 లో

## పీఓకేలో పాక్ దమనకాండ 40 మంది మృతిపై బ్రిటన్ తీవ్ర ఆగ్రహం

- పీఓకేలో పాక్ బలగాల కాల్పులు.. 40 మందికి పైగా పౌరుల మృతి
- శాంతియుత నిరసనకారులపై కాల్పులు జరపడంపై బ్రిటన్ ఎంపీల ఆగ్రహం
- ఈ ఘటనపై స్వతంత్ర, పారదర్శక విచారణ జరపాలని డిమాండ్
- కమ్యూనికేషన్లపై నిషేధాన్ని ఎత్తివేయాలని పాక్‌ను కోరిన ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్
- హింసను ఆపి, ఉద్రిక్తతలు తగ్గించాలని అంతర్జాతీయంగా పెరుగుతున్న ఒత్తిడి



పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లో చెలరేగిన హింసపై అంతర్జాతీయంగా తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. నిరసనకారులపై పాకిస్థాన్ భద్రతా బలగాలు జరిపిన దమనకాండలో 40 మందికి పైగా పౌరులు మరణించగా, డజన్ల కొద్దీ ప్రజలు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై పలువురు బ్రిటిష్ పార్లమెంటేరియన్లు, - మిగతా 2 లో

# మోదీ ఫేస్‌బుక్ పోస్టుపై ఆంక్షలు

# మెటాకు కేంద్రం మరోసారి సమన్లు

- పూర్తి వివరణ కోరిన కేంద్ర ప్రభుత్వం
- సాంకేతిక, విధానపర వివరణపై దృష్టి
- సాంకేతిక లోపమే కారణమన్న మెటా
- కొత్త భద్రతా విధానం అమల్లోకి తెచ్చిన సంస్థ
- ఘటనను నిశితంగా పరిశీలిస్తున్న కేంద్రం




ప్రధాని నరేంద్ర మోదీ ఫేస్‌బుక్ పోస్టుపై తాత్కాలికంగా ఆంక్షలు విధించిన ఘటనను కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఈ అంశంపై పూర్తి వివరణ ఇవ్వాలని మెటా (ఫేస్‌బుక్ మాతృసంస్థ)ను కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ

## జెర్సీ మారినా దేశ ఆత్మ మారదు

ప్రియాంక గాంధీ ఘాటు వ్యాఖ్యలు



- భారత హాకీ కాషాయ జెర్సీపై వివాదం
- స్పందించిన ప్రియాంక గాంధీ
- చరిత్రను మార్చే ప్రయత్నాలూ జరుగుతున్నాయన్న ప్రియాంక
- ఏం మార్చినా దేశ యువత తమ అభిప్రాయాన్ని ఇప్పటికే స్పష్టం చేసిందని వ్యాఖ్య
- ప్రజల ఆలోచనలను మార్చడం సాధ్యం కాదన్న కాంగ్రెస్ నేత

భారత హాకీ జట్టు సంప్రదాయ నీలం జెర్సీ స్థానంలో ప్రపంచకప్ కోసం - మిగతా 2 లో

## విద్యార్థుల భవిష్యత్తు కంటే రాజకీయాలకే ప్రభుత్వం ప్రాధాన్యం



- రాజ్యసభకు పబ్లిక్ ఎగ్జామినేషన్స్ సవరణ బిల్లు
- కేంద్రంపై ప్రతిపక్ష నేత ఖర్గే విమర్శలు
- రాజకీయాల కోసమే బిల్లు తెచ్చారని ఆరోపణ
- పేపర్ లీక్‌లపై అమలు వ్యవస్థ బలోపేతం చేయాలని సూచన
- విద్యార్థుల ఉద్యమం వల్లే ప్రభుత్వం దిగివచ్చిందన్న ఖర్గే

ప్రభుత్వ పరీక్షల్లో ప్రశ్నపత్రాల లీకేజీలను అరికట్టేందుకు తీసుకొచ్చిన పబ్లిక్ - మిగతా 2 లో

## ఇప్పుడు గ్లోబల్ ఇన్వెస్టర్ల ఎంపిక ఆంధ్రప్రదేశ్



- గత ప్రభుత్వ చర్యలతో పెట్టుబడిదారుల విశ్వాసం కోల్పోయిందని వ్యాఖ్య
- త్వరలో ఆంధ్రప్రదేశ్ నుంచి విదేశాలకు క్లీన్ ఎనర్జీ ఎగుమతులు
- పరిశ్రమలు తేవడం మా బాధ్యత.. కష్టపడటం యువత బాధ్యత
- టాటా రెన్యువబుల్ ఎనర్జీ శంకుస్థాపన సభలో మంత్రి నారా లోకేష్

ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు గ్లోబల్ ఇన్వెస్టర్ల తొలి ప్రాధాన్యతగా మారిందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ - మిగతా 2 లో

## ములాఖత్ లో కలిసేందుకు వెళ్లిన జగన్



- ముగిసిన సమయం శ్రీకాకుళం జైలు వద్ద జగన్, సీదిరి అప్పలరాజుల ములాఖత్ రద్దు
- శ్రీకాకుళం అంపోలు జైల్లో రిమాండ్‌లో ఉన్న సీదిరి అప్పలరాజు
- సాయంత్రం 5 గంటలు దాటడంతో అనుమతి నిరాకరించిన జైలు అధికారులు

రోడ్డు ప్రమాదం కేసులో అరెస్టయి శ్రీకాకుళం అంపోలు జైల్లో రిమాండ్‌లో ఉన్న - మిగతా 2 లో

# పాలమూరు, సీతమ్మ సాగర్‌కు లైన్ క్లియర్

- తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులకు సుప్రీంకోర్టులో ఊరట
- పాలమూరు, సీతమ్మ సాగర్, గౌరవెల్లి ప్రాజెక్టులకు మేలు
- పాత పర్యావరణ అనుమతులు చెల్లుబాటవుతాయని స్పష్టత
- కేంద్ర పర్యావరణ శాఖ మెమోరాండంను కొట్టివేసిన సుప్రీం




తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. పాలమూరు-రంగారెడ్డి, సీతమ్మ సాగర్, గౌరవెల్లి రిజర్వాయర్ వంటి కీలక ప్రాజెక్టుల పర్యావరణ అనుమతులపై నెలకొన్న సందిగ్ధతను తొలగిస్తూ సర్వోన్నత న్యాయస్థానం తాజాగా కీలక తీర్పును వెలువరించింది. కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ 2021లో జారీ చేసిన ఆఫీస్ మెమోరాండం (ఓఎం)ను సుప్రీంకోర్టు బుధవారం కొట్టివేసింది. అయితే, ఈ తీర్పు భవిష్యత్తు వ్యవహారాలకు మాత్రమే వర్తిస్తుందని జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. సదరు మెమోరాండం ప్రాతిపదికన గతంలో మంజూరైన పర్యావరణ అనుమతులన్నీ యథాతథంగా చెల్లుబాటులో ఉంటాయని న్యాయస్థానం తేల్చిచెప్పింది. సర్వోన్నత న్యాయస్థానం వెలువరించిన తాజా తీర్పుతో తెలంగాణలోని సాగునీటి ప్రాజెక్టులకు గతంలో లభించిన అనుమతులకు ఎటువంటి ఆటంకం లేదని స్పష్టమైంది. ముఖ్యంగా పాలమూరు-రంగారెడ్డి సహా ఇతర ప్రాజెక్టుల నిర్మాణానికి పర్యావరణ అనుమతుల రూపంలో ఎదురవుతున్న ప్రధాన అడ్డంకి దీంతో తొలగిపోయింది. ఈ పరిణామంతో సదరు ప్రాజెక్టుల పనులను వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి మార్గం సుగమమైంది.

## పంచాయతీ నిధుల పక్కదారిపై పూర్తి విచారణ జరపాలి

మొదటిపేజీ తరువాయి - వినియోగంలో తీవ్ర అక్రమాలు జరుగుతున్నాయని, మార్గదర్శకాలకు విరుద్ధంగా నిధులను పక్కదారి పట్టిస్తున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. కేంద్ర నిధులను నిబంధనలకు విరుద్ధంగా ఖర్చు చేయాలంటూ పంచాయతీ అధికారులపై, సర్పంచులపై ఒత్తిళ్లు తెస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిధుల దుర్వినియోగంపై పూర్తిస్థాయి నిష్పాక్షిక విచారణ జరిపించాలని కోరుతూ కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్కలకు బండి సంజయ్ లేఖలు రాశారు. సర్పంచులు తమకు ఎదురవుతున్న ఒత్తిళ్లపై ఆధారాలతో సహా ఇచ్చిన ఫిర్యాదులను లేఖలకు జత చేసినట్లు ఆయన తెలిపారు. "గ్రామీణ వ్యవస్థకు, ప్రజాస్వామ్యానికి పంచాయతీరాజ్ వ్యవస్థే మూలస్తంభం. ఇక్కడ నిధులు పక్కదారి పడితే గ్రామాల అభివృద్ధి స్తంభించిపోవడమే కాకుండా, పంచాయతీల ఆర్థిక స్వయం ప్రతిపత్తి దెబ్బతింటుంది" అని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర మంత్రులు తక్షణమే జోక్యం చేసుకుని, ఆధారాల ఆధారంగా పూర్తిస్థాయి విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.c

## తెలంగాణకు ఆరెంజ్ అలర్ట్.. ఆ జిల్లాల్లో అతి భారీ వర్షాలు!

మొదటిపేజీ తరువాయి - హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా తెలంగాణలోని పలు జిల్లాల్లో గురువారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉన్నందున, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈ మేరకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం పలు జిల్లాలకు 'ఆరెంజ్ అలర్ట్' ప్రకటించింది. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం.. మంచిర్యాల, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, జగిత్యాల, ఆసిఫాబాద్, ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, సిద్దిపేట జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అదే సమయంలో సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, వికారాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు 'ఎల్లో అలర్ట్' జారీ చేస్తూ, అక్కడ భారీ వర్షాలు నమోదవుతాయని వెల్లడించింది. ఇక హైదరాబాద్ మహానగరంలోనూ ఎడతెరిపి లేకుండా వర్షం కురిసే అవకాశాలు ఉన్నందున, నగరవాసులు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని అధికారులు విజ్ఞప్తి చేశారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లోనూ వర్షాలు కురుస్తాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (APSDMA) వెల్లడించింది. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపిన వివరాల ప్రకారం.. పోలవరం, తూర్పు గోదావరి, ఏలూరు జిల్లాల్లో కొన్ని చోట్ల మోస్తరు వర్షాలు కురుస్తాయి. శ్రీకాకుళం, మన్యం, అల్లూరి, కాకినాడ, కోనసీమ, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆయన వివరించారు.

## ములాఖత్ లో కలిసేందుకు వెళ్లిన జగన్

మొదటిపేజీ తరువాయి - మాజీ మంత్రి సీదిరి అప్పలరాజుతో వైసీపీ అధినేత జగన్ ములాఖత్ చివరి నిమిషంలో రద్దయింది. ములాఖత్ కోసం జగన్ కు జైలు అధికారులు సాయంత్రం 5 గంటల వరకు సమయం ఇచ్చారు. అయితే జైలు వద్దకు జగన్ చేరుకునే సమయానికి నిర్ణీత గడువు ముగిసిపోయింది. సమయం దాటిన తర్వాత కూడా అప్పలరాజును కలిసేందుకు వైసీపీ నేతలు అనుమతి కోరగా, జైలర్ ఉన్నతాధికారులతో సంప్రదించారు. జైలు నిబంధనల ప్రకారమే నడుచుకోవాలని, సాయంత్రం 5 గంటల దాటిన తర్వాత ఎలాంటి ములాఖత్‌కు అనుమతి లేదని ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. జైలు నిబంధనల దృష్ట్యా అధికారుల నుంచి అనుమతి లభించకపోవడంతో జగన్, సీదిరి అప్పలరాజుల ములాఖత్ రద్దయింది. అనంతరం జైలు ప్రాంగణం వద్దే వేచి ఉన్న అప్పలరాజు కుటుంబ సభ్యులను జగన్ కలిసి పరామర్శించారు.

## మోదీ ఫేస్‌బుక్ పోస్టుపై ఆంక్షలు మెటాకు కేంద్రం మరోసారి సమన్లు



మొదటిపేజీ తరువాయి - మంత్రిత్వ శాఖ ఆదేశించింది. ఇందుకోసం మెటా సీనియర్ అధికారులను రానున్న ఏడు నుంచి పది రోజుల్లో హాజరు కావాలని కోరింది. ఘటన ఎలా జరిగింది, భవిష్యత్తులో మళ్లీ జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారనే అంశాలపై సమగ్ర వివరణ ఇవ్వాలని స్పష్టం చేసింది. ఈ వ్యవహారంపై మాట్లాడిన మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఎస్. కృష్ణన్, మెటా నుంచి విధానపరంగా, సాంకేతికంగా పూర్తి వివరాలు కోరుతున్నామని తెలిపారు. ఈ ఘటన వెనుక ఉన్న కారణాలను పూర్తిగా తెలుసుకోవాలన్నదే కేంద్రం ఉద్దేశమని చెప్పారు. భారత ప్రభుత్వం తన ఆందోళనలను నేరుగా మెటా దృష్టికి తీసుకెళ్లి, ఈ తప్పిదం ఎలా జరిగిందో పూర్తి నివేదిక కోరుతోందని వెల్లడించారు. కేవలం ప్రాథమిక వివరణతో సరిపెట్టే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. ఈ ఘటనపై మెటా ఇప్పటికే విచారం వ్యక్తం చేస్తూ క్షమాపణ చెప్పిందని ఎస్. కృష్ణన్ తెలిపారు. తొలి దశలో సాంకేతిక లోపం వల్లే ఈ సమస్య ఏర్పడిందని కంపెనీ వివరణ ఇచ్చిందన్నారు. అయినా ఆ సమాధానం పూర్తిస్థాయిలో సంతృప్తికరంగా లేదని కేంద్రం భావిస్తున్నట్లు చెప్పారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎలాంటి భద్రతా చర్యలు చేపడుతున్నారో కూడా వివరించాలని మెటాను కోరినట్లు వెల్లడించారు. ఈ పరిణామానికి ముందు కూడా మెటా సీనియర్ అధికారిని కేంద్ర ప్రభుత్వం పిలిపించింది. జులై 23న ప్రధాని మోదీ ఫేస్‌బుక్‌లో వీడియో సందేశాన్ని పోస్టు చేశారు. నీట్ ప్రశ్నపత్రం లీక్ ఘటనపై విద్యార్థులకు భరోసా ఇస్తూ, పరీక్షల అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అందులో పేర్కొన్నారు. అదే పోస్టుపై కొంతసేపు తాత్కాలిక ఆంక్షలు విధించడంతో వివాదం చెలరేగింది. ఈ ఘటన తర్వాత జులై 28 నుంచి కొత్త విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చినట్లు మెటా కేంద్రానికి తెలిపింది. ప్రధాని, ఇతర ప్రముఖ ప్రజాప్రతినిధుల ఖాతాల్లో ప్రచురించే పోస్టులపై అదనపు పర్యవేక్షణ ఉండేలా వ్యవస్థను మార్చినట్లు వివరించింది. అనుకోకుండా ఆంక్షలు విధించే పరిస్థితులు తలెత్తకుండా భద్రతా చర్యలను మరింత బలోపేతం చేసినట్లు వెల్లడించింది. అయినా ఈ వివరణపై పూర్తి స్పష్టత వచ్చే వరకు కేంద్రం ఈ వ్యవహారాన్ని నిశితంగా పరిశీలించనుంది.

## పీఓకేలో పాక్ దమనకాండ 40 మంది మృతిపై బ్రిటన్ తీవ్ర ఆగ్రహం



మొదటిపేజీ తరువాయి - మానవ హక్కుల సంస్థలు తీవ్రంగా స్పందించాయి. బ్రిటిష్ లేబర్ పార్టీ ఎంపీ లియామ్ బైర్న్ మాట్లాడుతూ.. పీఓకేలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిపై కాల్పులు జరపడం అత్యంత ఆందోళనకరమని అన్నారు. కమ్యూనికేషన్లపై నిషేధం విధించడం, మానవ హక్కులను ఉల్లంఘించడం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు. ఈ హింసను తక్షణమే ఆపాలని డిమాండ్ చేస్తూ లండన్‌లోని పాకిస్థాన్ హైకమిషన్‌తో చర్చలు జరపాలని, పాక్ ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని తమ విదేశాంగ శాఖను కోరనున్నట్లు తెలిపారు. ఉద్రిక్తతలను తగ్గించి, కశ్మీరీల హక్కులను గౌరవించాలని ఆయన డిమాండ్ చేశారు. మరో బ్రిటిష్ ఎంపీ అద్నాన్ హుస్సేన్ ఈ ఘటనను ఒక 'విషాదం'గా అభివర్ణించారు. పాక్ బలగాలు పరిమితికి మించి బలప్రయోగం చేసిన ఘటనపై పూర్తిస్థాయి, స్వతంత్ర, పారదర్శక విచారణ జరగాలని కోరారు. ప్రముఖ మానవ హక్కుల సంస్థ ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ కూడా పాకిస్థాన్ తీరును తీవ్రంగా విమర్శించింది. నిరసనకారులపై పాక్ చాలా కాలంగా అనుసరిస్తున్న అక్రమ హింసా విధానానికి ఈ ఘటనే నిదర్శనమని ఆమ్నెస్టీ సెక్రటరీ జనరల్ ఆగ్నెస్ కాలమర్డ్ అన్నారు. పీఓకేలో ఇంటర్నెట్, మొబైల్ సేవలపై నిషేధాన్ని వెంటనే ఎత్తివేయాలని, మీడియాను, స్వతంత్ర పరిశీలకులను అనుమతించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ ఘటనపై స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని ఆమె 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

# ఇప్పుడు గ్లోబల్ ఇన్వెస్టర్ల ఎంపిక ఆంధ్రప్రదేశ్

మొదటిపేజీ తరువాయి - పేర్కొన్నారు. బ్రూక్‌ఫీల్డ్, బ్లాక్‌స్టోన్, బ్లాక్‌రాక్, ఈక్వ్యూటీ, టీపీజీ వంటి ప్రతిష్టాత్మక గ్లోబల్ ప్రైవేట్ ఈక్విటీ ఫండ్‌లు ఏపీలో పెట్టుబడులు పెడుతున్నాయని, టాటా పవర్, సుజ్లాన్, రెన్యూ, ప్రీమియర్ ఎనర్జీస్, ఏసీఎంఈ, వారీ వంటి ప్రముఖ భారతీయ దిగ్గజ సంస్థల తమ కార్యకలాపాలను ఇక్కడ విస్తరిస్తున్నాయని ఆయన వెల్లడించారు. పత్తికొండ సమీపంలోని హోసూరు వద్ద టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ (టీపీఆర్ఈఎల్) ఆధ్వర్యంలో రూ.5,350 కోట్లతో అనంతపురం, కర్నూలు జిల్లాల్లో ఏర్పాటు చేయనున్న 800 మెగావాట్ల క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు గురువారం మంత్రి లోకేష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ, గత ఏడాదితో పోలిస్తే ఈ ఒక్క ఏడాదిలోనే ఆంధ్రప్రదేశ్‌లో పునరుత్పాదక ఇంధన సామర్థ్యం 400 శాతం పెరిగిందని, రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్న విశ్వసనీయత వల్లే ఇది సాధ్యమైందని తెలిపారు.

### పెట్టుబడిదారుల్లో నమ్మకం పెంపొందించాం

"రాష్ట్రంలో 2024 జూన్ లో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు, పునరుత్పాదక ఇంధన రంగం పూర్తిగా అస్తవ్యస్తంగా ఉండేది. అంతకుముందు ఐదేళ్లలో కనీసం ఒక్క మెగావాట్ సామర్థ్యం గల ప్రధాన రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టు కూడా ప్రారంభించలేదు. విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను ఏకపక్షంగా రద్దు చేశారు. పెట్టుబడిదారుల్లో విశ్వాసం దెబ్బతింది. ప్రపంచంలోని అనేక అతిపెద్ద ఇన్‌ఫ్రా, క్లైమెట్ ఫండ్స్ ఆంధ్రప్రదేశ్‌ను బ్లాక్‌లిస్ట్‌లో చేర్చాయి. ఒకసారి దెబ్బతిన్న విశ్వాసాన్ని పునరుద్ధరించడం రాత్రికి రాత్రే సాధ్యంకాదు. పెట్టుబడిదారుల్లో మళ్లీ నమ్మకాన్ని పెంపొందిస్తూ వచ్చాం" అని పేర్కొన్నారు.

### ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీతో తొలిఅడుగు

ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ - 2024ను ప్రవేశపెట్టి విస్తృతమైన విజన్‌తో 160 గిగావాట్ల క్లీన్ ఎనర్జీ సామర్థ్యాన్ని సాధించాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని అన్నారు. సోలార్ మాడ్యూల్స్, సెల్స్ నుండి బ్యాటరీలు, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా, ట్రాన్స్ మిషన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, పోర్ట్స్, స్టోరేజీ సిస్టమ్స్.. ప్రపంచ స్థాయి తయారీ వరకు - మొత్తం క్లీన్ ఎనర్జీ సప్లయ్ చైన్ ను ఆంధ్రప్రదేశ్ లో నిర్మించాలని అనుకున్నామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛ ఇంధనాన్ని వినియోగించుకోవడమే కాకుండా, క్లీన్ ఎనర్జీ టెక్నాలజీలకు గ్లోబల్ ప్రొడ్యూసర్ గా మారాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని లోకేష్ తెలిపారు.

### టాటా రెన్యువబుల్ ప్రాజెక్ట్.. మా విజన్ కు నిదర్శనం

"టాటా రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ రూ. 5,750 కోట్ల పెట్టుబడితో, పత్తికొండలో 400 మెగావాట్ల సౌర విద్యుత్‌ను, అనంతపురం జిల్లా కనేకల్లులో 400 మెగావాట్ల పవన విద్యుత్‌తో కలిపి, 800 మెగావాట్ల హైబ్రిడ్ రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టుగా అవతరించబోతోంది. ఈ ఒక్క ప్రాజెక్ట్ నిర్మాణ సమయంలో దాదాపు 4,000 ఉద్యోగాలను కల్పిస్తుంది. 3,400 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో గల ఈ ప్రాజెక్టు ద్వారా 1,100 పైగా రైతు కుటుంబాలకు దాదాపు మూడు దశాబ్దాల పాటు స్థిరమైన కౌలు ఆదాయాన్ని అందిస్తుంది. ఈ ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్‌పైనా, మా పరిపాలనపైనా విశ్వాసానికి ప్రతీక.

### టాటా గ్రూప్ తో మాకు ప్రత్యేకమైన అనుబంధం

టాటా గ్రూప్‌తో మాకు దశాబ్దాల తరబడి అనుబంధం ఉంది. 1990లో నా తండ్రి చంద్రబాబు నాయుడు గారు హైదరాబాద్‌లో 'హైటెక్ సిటీ'ని నిర్మిస్తున్నప్పుడు, ఆయన దార్శనికతను నమ్మిన మొట్టమొదటి సంస్థలలో టిసిఎస్ ఒకటి. ఆ నమ్మకంతో కూడిన అనుబంధం నేటికీ కొనసాగుతోంది. 2024లో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, నేను టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్‌ను కలిసి ప్రపంచ స్థాయి పెట్టుబడులను ఆకర్షించడానికి ఆంధ్రప్రదేశ్ భిన్నంగా ఏమి చేయాలి అని అడిగాను. "వేగంపై దృష్టి పెట్టండి. పెట్టుబడిదారులకు ప్రోత్సాహకాల కంటే జాప్యం వల్ల కలిగే నష్టమే ఎక్కువ," అని ఆయన చెప్పారు. మా ప్రభుత్వ విధానం కూడా సింపుల్, స్పీడ్, స్టెబిలిటీలో భాగం అయ్యింది. శంకుస్థాపన నుండి ప్రారంభోత్సవం వరకు ప్రభుత్వం మద్దతుగా నిలబడుతుందనే విశ్వాసం మేము పెట్టుబడిదారులకు కల్పిస్తున్నాం" అని అన్నారు.

### స్వచ్ఛ ఇంధనం ఎగుమతి చేస్తాం

"భారతదేశంలోనే అత్యంత పొడవైన తీరప్రాంతం, సమృద్ధిగా పునరుత్పాదక వనరులు, ప్రపంచ స్థాయి ఓడరేవులు ఉన్న ఆంధ్రప్రదేశ్ గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా ఎగుమతులకు భారతదేశపు ముఖద్వారంగా మారడానికి మాకు అవకాశం కల్పిస్తున్నాయి. అతి త్వరలో ఆంధ్రప్రదేశ్‌లో ఉత్పత్తి అయ్యే స్వచ్ఛమైన ఇంధనాన్ని తీసుకువెళ్లే ఓడలు యూరప్, జపాన్, కొరియా, ప్రపంచంలోని ఇతర ప్రాంతాలకు ప్రయాణిస్తాయి. క్లీన్ మాలిక్యులస్, గ్రీన్ ఫ్యూయల్స్, సాంకేతికతలను ఎగుమతులూ ఏపీ నుంచి చేసే స్థాయికి చేరతాం.

### సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో కలిసి పనిచేయాలి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఐఐటి తిరుపతి, యూనివర్సిటీ ఆఫ్ న్యూ సౌత్ వేల్స్ (ఆస్ట్రేలియా) సహకారంతో సోలార్ మ్యానుఫ్యాక్చరింగ్, రెన్యువబుల్ ఎనర్జీ టెక్నాలజీల కోసం ఏర్పాటు చేస్తున్న ఒక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో కలిసి పనిచేయాలని టాటా పవర్‌ను ఆహ్వానిస్తున్నాం. మనం కలిస్తే భారతదేశపు స్వచ్ఛ ఇంధన భవిష్యత్తును నిర్మించే ఇంజనీర్లు, పరిశోధకులు, సాంకేతిక నిపుణులు, పారిశ్రామికవేత్తలను తయారు చేయగలం. టాటా రెన్యువబుల్ ఎనర్జీ కార్యరూపం దాల్చడానికి కృషి చేసిన ప్రతీ ఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నాను.

### సుజ్లాన్ కు ప్రత్యేక అభినందనలు

దశాబ్దాలుగా, భారతదేశ పవన శక్తి రంగంలో సుజ్లాన్ అగ్రగామి పాత్ర పోషిస్తున్న సుజ్లాన్ పవన శక్తి ప్రాజెక్ట్ అభివృద్ధిలో భాగం కావడం ఆంధ్రప్రదేశ్ పునరుత్పాదక ఇంధన లక్ష్యాలకు గొప్ప బలాన్ని చేకూరుస్తుంది. ఈ ప్రాజెక్ట్ కోసం అవసరమైన విండ్ టర్బైన్‌లను అనంతపురంలోనే సుజ్లాన్ ఏర్పాటు చేసిన కేంద్రంలో తయారు కావడం ఏపీలో సమగ్ర పారిశ్రామిక వ్యవస్థ అభివృద్ధికి మరో నిదర్శనం. విండ్ టర్బైన్‌ల తయారీ, నిర్వహణలో యువతకు నైపుణ్య శిక్షణనిచ్చే కేంద్రాలను కూడా ఏర్పాటుచేసి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రస్థానంలో దీర్ఘకాలిక భాగస్వామిగా నిలిచినందుకు సుజ్లాన్ యాజమాన్యం, బృందానికి కృతజ్ఞతలు.

### వజ్రాల నేల..బంగారంలాంటి ప్రజలు

అశోకుడు పాలించిన గొప్ప నేల పత్తికొండ. పత్తికొండలో యువశక్తి అదిరిపోయింది. బంగారు గనులు ఉన్న ప్రాంతం ఇది, బంగారం లాంటి ప్రజలు ఉన్న నేల ఇది. జొన్నగిరి గోల్డ్ ఇప్పుడు ఏపీకే బ్రాండ్. పత్తికొండ బంగారం గురించి ఇప్పుడు ప్రపంచం మొత్తం మాట్లాడుతుంది. ఈ నేలలో వజ్రాలు దొరుకుతాయి, వజ్రాల లాంటి యువకులు ఇక్కడ ఉన్నారు. పెరవలి రంగనాథ స్వామి ఆలయం, పత్తికొండ సాయిబాబా ఆలయం ఉన్న పుణ్య భూమి పత్తికొండ" అని మంత్రి పేర్కొన్నారు.

### కర్నూలు ప్రజల అభిమానం మరువలేను

"ఉమ్మడి కర్నూలు జిల్లా అంటే నాకు ఇష్టం. నేను పాదయాత్రలో వచ్చినప్పుడు ప్రజలు చూపిన ప్రేమ ఎప్పటికి మర్చిపోలేను. నేను 45 రోజులు, 14 నియోజక వర్గాల్లో పాదయాత్ర చేసాను. నాకు కర్నూలు జిల్లా ప్రజల సమస్యలు తెలుసు, కష్టాలు, వలసలు నేను చూశాను. నేను పత్తికొండ వచ్చినప్పుడు అప్పటి ప్రభుత్వం నన్ను అడ్డుకోవడానికి 1000 మంది పోలీసులను పంపింది. పత్తికొండ ప్రజలు నాకు మద్దతుగా నిలిచారు. అందుకే మీ రుణం తీర్చుకుంటున్నా. ఉమ్మడి కర్నూలు జిల్లా అభివృద్ధిని బాధ్యతగా తీసుకున్నా. గౌరవ ముఖ్యమంత్రి గారు, నేను, మంత్రి టిజి భరత్ ప్రపంచం మొత్తం తిరిగి రాష్ట్రానికి అనేక కంపెనీలు తీసుకొస్తున్నాం. కర్నూలు జిల్లాకు కూడా అనేక పరిశ్రమలు రాబోతున్నాయి. పరిశ్రమలు తీసుకురావం మా బాధ్యత. కానీ కష్టపడి పనిచేయాల్సిన బాధ్యత యువకులపై ఉంది. కష్టం, ప్రతిభ రెండూ ఉండాలి. అప్పుడే కంపెనీలకు నమ్మకం వస్తుంది" అని అన్నారు.

### ఇండస్ట్రీ కనెక్ట్ తో నైపుణ్యాభివృద్ధి

"నాకు ఒక వింత పరిస్థితి ఎదురవుతోంది. మేము కంపెనీ పెట్టడానికి సిద్ధంగా ఉన్నాం, మీ దగ్గర స్కిల్ ఉన్న యూత్ ఉన్నారా అని కొంతమంది పారిశ్రామికవేత్తలు అడుగుతున్నారు. అందుకే ఇప్పుడు ఐటిఐలని ఇండస్ట్రీతో కనెక్ట్ చేస్తున్నాం. ఒక్కో ఐటీఐని ఒక్కో కంపెనీకి అటాచ్ చేస్తున్నాం. ఇండస్ట్రీకి కావాల్సిన విధంగా యూత్ ని సిద్ధం చేస్తున్నాం. మొన్నే శ్రీసిటీలో యూనివర్సిటీని ప్రారంభించాను. ఇది ఇండియాలోనే నేర్చుకోండి - సంపాదించండి -- గ్రాడ్యుయేట్ అవ్వండి మోడల్‌లో నిర్వహించే తొలి యూనివర్సిటీ. మూడు నెలలు క్లాస్ రూములో, 8 నెలలు ఇండస్ట్రీ లో వర్క్, చదువుకుంటూనే సంపాదిస్తారు. చదువు పూర్తయ్యేసరికి ఉద్యోగానికి కావాల్సిన నైపుణ్యాలు సంపాదిస్తారు" అని లోకేష్ వ్యాఖ్యానించారు.

### దేశానికి నాయకత్వం వహించే ఏపీని నిర్మిద్దాం

'టాటా' అనే పేరు ఎల్లప్పుడూ నమ్మకం, నిజాయితీ, దేశ నిర్మాణం, ఆవిష్కరణలకు మారుపేరుగా నిలిచిందని లోకేష్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌తో టాటా బంధం చాలా బలీయమైనదని అన్నారు. ప్రభుత్వం, పారిశ్రామిక రంగం, రైతులు, ప్రజలు కలిసి క్లీన్ ఎనర్జీ, పరస్పర విశ్వాసం, భాగస్వామ్య స్ఫూర్తితో కూడిన సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తున్నామని అన్నారు. భారతదేశానికి దిశానిర్దేశం చేసే ఆంధ్రప్రదేశ్‌ను, స్వచ్ఛ ఇంధన రంగంలో ప్రపంచానికే నాయకత్వం వహించే భారతదేశాన్ని మనం కలిసి నిర్మిద్దామని మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టాటా పవర్ సిఇఓ & ఎండి ప్రవీర్ సిన్హా, టాటా పవర్ రెన్యువబుల్ ఎనర్జీ సిఇఓ & ఎండి సంజయ్ బంగా, సుజలాన్ వైస్ చైర్మన్ గిరీష్ తంతి, భారీ పరిశ్రమల మంత్రి టిజి భరత్, ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, కె.ఇ. శ్యామ్ బాబు, జిల్లా కలెక్టర్ డా. ఎ. సిరి, టాటా పవర్, సుజ్లాన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## '2034 వరకు నేనే సీఎం'.. ఉపాధ్యాయులకు సీఎం రేవంత్ కీలక హామీ

మొదటిపేజీ తరువాయి - తనదేనని స్పష్టం చేశారు. ఇకపై ఉపాధ్యాయ సంఘాలు తమ వ్యక్తిగత సమస్యల కోసం కాకుండా విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. ఫిన్‌లాండ్, జర్మనీ పర్యటన ముగించుకుని వచ్చిన ఉపాధ్యాయుల బృందంతో ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో జరిగిన సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులకు తాను ఒక్కటే చెబుతున్నానని రేవంత్ అన్నారు. "మీ సమస్యలు నాకు వదిలేయండి. మీరు అడగకముందే వాటిని పరిష్కరిస్తాను. ప్రమోషన్లు, బదిలీలు కూడా మీ ఇంటి వద్దకే పంపించాం. ఇకపై మీకోసం కాదు.. విద్యార్థుల సమస్యల కోసం నాతో కొట్లాడండి" అని సూచించారు. విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని కోరారు. 2034 వరకు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని వ్యాఖ్యానించిన రేవంత్ రెడ్డి, ఆ లోపు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పూర్తి బాధ్యత వహిస్తానన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కేవలం 55 రోజుల్లో 11 వేల మంది ఉపాధ్యాయులను నియమించామని గుర్తు చేశారు. ఇలాంటి నియామకాలు గతంలో ఎప్పుడైనా జరిగాయా అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం ఉపాధ్యాయులదేనని, అందుకే వారి సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. రాబోయే ఐదేళ్లలో తెలంగాణ విద్యాశాఖను ప్రపంచ దేశాలు ఆదర్శంగా చూసే స్థాయికి తీసుకెళ్లాలని రేవంత్ పిలుపునిచ్చారు. పంచవర్ష ప్రణాళిక తరహాలో ఉపాధ్యాయ సంఘాలు ప్రతిజ్ఞ చేసి పని చేయాలని కోరారు. అలాంటి కృషి చేస్తే విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు వస్తాయని అన్నారు. దేశానికి విద్య, వైద్య రంగాల్లో తెలంగాణే నాయకత్వం ఎందుకు ఇవ్వకూడదని ప్రశ్నించారు. ఇకపై ప్రతి ఆరు నెలలకు ఒకసారి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఉపాధ్యాయ సంఘాల నాయకులతో నేరుగా చర్చిస్తానని సీఎం హామీ ఇచ్చారు. వారి సమస్యల పరిష్కారానికి క్రమం తప్పకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. గతంలో ఒకటో తేదీన ఉద్యోగుల జీతాలు సమయానికి పడేవి కాదని, ఇప్పుడు మాత్రం అడగకుండానే ప్రతి నెల ఒకటో తారీఖున జీతాలు జమ చేస్తున్నామని తెలిపారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా అదే రోజు వేతనాలు చెల్లిస్తున్నామని వెల్లడించారు.

## విద్యార్థుల భవిష్యత్తు కంటే రాజకీయాలకే ప్రభుత్వం ప్రాధాన్యం

మొదటిపేజీ తరువాయి - ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) సవరణ బిల్లు-2026పై రాజ్యసభలో తీవ్ర వాగ్వాదం జరిగింది. చర్చ సందర్భంగా ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వంపై ఘాటు విమర్శలు చేశారు. విద్యార్థుల భవిష్యత్తు కంటే రాజకీయాలకే ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చిందని ఆరోపించారు. ఢిల్లీలో నిరసన తెలిపిన విద్యార్థులపై పోలీసులు వ్యవహరించిన తీరుపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా సభలో వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో నిరసన తెలిపిన విద్యార్థులపై లాఠీచార్జి జరిగిందని ఖర్గే ఆరోపించారు. ఢిల్లీ పోలీసులు, సీఆర్‌పీఎఫ్ కేంద్ర హోంమంత్రిత్వ శాఖ పరిధిలోనే పనిచేస్తాయని గుర్తు చేశారు. ఆ శాఖ అనుమతి లేకుండా ఇలాంటి చర్యలు జరిగే అవకాశం లేదని అన్నారు. ఈ ఘటనపై అమిత్ షా బాధ్యత నుంచి తప్పించుకోలేరని వ్యాఖ్యానించారు. విద్యార్థులపై జరిగిన పోలీసు చర్యలపై ఆయన సభలో ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ప్రశ్నపత్రాల లీకేజీలను అరికట్టే బిల్లును ఇంత ఆలస్యంగా ఎందుకు తీసుకొచ్చారని ఖర్గే ప్రశ్నించారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడే సంస్కరణలు చేయకుండా ప్రభుత్వం రాజకీయాల్లోనే నిమగ్నమైందని విమర్శించారు. ఢిల్లీలో విద్యార్థుల ఆందోళనలను చల్లార్చేందుకే ఈ బిల్లును తీసుకొచ్చారని ఆరోపించారు. బీజేపీ రాజకీయాల వల్లే దేశంలో ప్రశ్నపత్రాల లీకేజీలు, నిరసనలు, పోలీసు చర్యలు చోటుచేసుకున్నాయని అన్నారు. పేపర్ లీకేజీలు జరిగిన తర్వాత నష్టనివారణ చర్యలు తీసుకోవడం ఒక్కటే సరిపోదని ఖర్గే అభిప్రాయపడ్డారు. అలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా అమలు వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రశ్నపత్రాల లీకేజీలను అరికట్టేందుకు ప్రభుత్వం అనుసరించబోయే స్పష్టమైన కార్యాచరణను వివరించలేదని విమర్శించారు. ఈ బిల్లు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతుందా అన్న సందేహాన్ని వ్యక్తం చేశారు. గత రెండు నెలలుగా విద్యార్థులు, యువత దేశవ్యాప్తంగా పరీక్షల వ్యవస్థపై నిరసనలు వ్యక్తం చేశారని ఖర్గే గుర్తుచేశారు. వారి గొంతుకను ప్రతిపక్షం వీధుల నుంచి పార్లమెంట్ వరకు వినిపించిందన్నారు. ప్రజల ఒత్తిడి పెరగడంతో ప్రభుత్వం చివరకు వెనక్కి తగ్గిందని వ్యాఖ్యానించారు. విద్యార్థుల పోరాటం ఫలించిందని, వారి ఉద్యమం వల్లే ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సి వచ్చిందని అన్నారు. అధికారాన్ని కోల్పోతామన్న భయంతోనే ప్రభుత్వం డిమాండ్లకు తలొగ్గిందని ఆరోపించారు.

# జెర్సీ మారినా దేశ ఆత్మ మారదు

మొదటిపేజీ తరువాయి - కాషాయ రంగు జెర్సీని ప్రవేశపెట్టడంపై మొదలైన చర్చ రాజకీయ రంగు పులుముకుంది. మాజీ కెప్టెన్ విరేన్ రస్కీనా ఈ నిర్ణయాన్ని ప్రశ్నించారు. తాజాగా కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా కూడా దీనిపై స్పందించారు. జెర్సీ మార్పు ఒక్కటే కాదని, చరిత్రను మార్చే ప్రయత్నాలు జరిగినా దేశ యువత తన అభిప్రాయాన్ని ఇప్పటికే స్పష్టం చేసిందని వ్యాఖ్యానించారు. పార్లమెంట్ బయట మీడియాతో మాట్లాడిన ఆమె, దేశ ఆత్మను మాత్రం మార్చలేరని అన్నారు. జెర్సీ మార్చినా, విద్యా విధానంలో చరిత్రను తిరగరాయాలని చూసినా ప్రజల ఆలోచనలను మార్చడం సాధ్యం కాదని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. జంతర్‌మంతర్‌లో యువత వ్యక్తం చేసిన అభిప్రాయాలే దేశ స్వరమని చెప్పారు. భారత స్వాతంత్ర్య పోరాటం అహింస, సత్యం అనే విలువలపై నిర్మితమైందని గుర్తుచేశారు. ఆ ఉద్యమంలో ఆర్ఎస్ఎస్‌కు ఎలాంటి పాత్ర లేదని, ఈ విషయాన్ని దేశ ప్రజలకు బాగా తెలుసని వ్యాఖ్యానించారు. మహాత్మా గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ స్వాతంత్ర్య ఉద్యమాన్ని నడిపిందని చెప్పారు. సోదరభావం, ఐక్యత, సత్యం, అహింసలోనే దేశ ఆత్మ ఉందని ప్రియాంక స్పష్టం చేశారు. ద్వేషం రెచ్చగొట్టినా, హింసను ప్రోత్సహించినా భారత మూల విలువలను ఎవరూ చెరిపేయలేరని అన్నారు. దేశ ఐక్యతను దెబ్బతీయాలనే ప్రయత్నాలు ఎప్పటికీ ఫలించవని చెప్పారు. రాజకీయ భావజాలం పేరుతో దేశ స్వభావాన్ని మార్చడం అసాధ్యమని అభిప్రాయపడ్డారు. ప్రపంచకప్ కోసం ప్రకటించిన కొత్త జెర్సీపై భారత హాకీ మాజీ కెప్టెన్ విరేన్ రస్కీనా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. భారత హాకీ అంటే అభిమానులకు ముందుగా గుర్తుకొచ్చేది నీలం జెర్సీయేనని చెప్పారు. తాను ఎన్నో ఏళ్లు దాన్నే ధరించి దేశానికి ప్రాతినిధ్యం వహించానని గుర్తుచేశారు. అభిమానుల మనసుల్లో ఆ రంగుకే ప్రత్యేక స్థానం ఉందని, అలాంటప్పుడు కాషాయ రంగును ఎందుకు ఎంచుకున్నారో అర్థం కావడం లేదని ప్రశ్నించారు. రస్కీనా వ్యాఖ్యల తర్వాత హాకీ ఇండియా కొత్త జెర్సీ రూపకల్పన వెనుక ఉన్న ఉద్దేశాన్ని వివరించింది. కాషాయ రంగు ధైర్యం, త్యాగం, విజయానికి ప్రతీకగా ఎంచుకున్నట్లు తెలిపింది. భారత జాతీయ పతాకం, ఉదయించే సూర్యుడి స్ఫూర్తితో ఈ రంగును తీసుకున్నామని పేర్కొంది. అశోక చక్రాన్ని గుర్తు చేసే నేవీ బ్లూ అంచులు, మండల కళారూపాలు, సుదర్శన చక్రం స్ఫూర్తితో రూపొందించిన డిజైన్ భారత సంస్కృతి, ఐక్యత, పురోగతిని ప్రతిబింబిస్తుందని వెల్లడించింది. 'ఏక్ భారత్.. శ్రేష్ఠ భారత్' భావనకు అనుగుణంగానే ఈ జెర్సీని రూపొందించినట్లు హాకీ ఇండియా స్పష్టం చేసింది.

## ఇరాన్‌పై అమెరికా ప్రతీకార దాడులు మళ్లీ భగ్గుమన్న ఉద్రిక్తతలు

మొదటిపేజీ తరువాయి - ఇది మరో కీలక పరిణామం. అమెరికా కాలమానం ప్రకారం బుధవారం రాత్రి 8 గంటలకు ఇరాన్‌పై దాడులు ప్రారంభించినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) ఒక ప్రకటనలో తెలిపింది. "పశ్చిమాసియాలోని అమెరికా బలగాలపై ఇరాన్ చేసిన దాడి ప్రయత్నానికి ఇది గట్టి సమాధానం" అని సెంట్‌కామ్ పేర్కొంది. జోర్డాన్‌లోని అమెరికా సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించిన 24 గంటల్లోపే ఈ దాడులు జరగడం గమనార్హం. అయితే, ఇరాన్ క్షిపణులను తమ వాయు రక్షణ వ్యవస్థలు విజయవంతంగా అడ్డుకున్నాయని అమెరికా అధికారులు తెలిపారు. ఈ ఘటన జరిగిన వెంటనే స్పందించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌ను "చాలా గట్టిగా దెబ్బతీస్తామని" హెచ్చరించారు. అమెరికా దాడుల తీవ్రత, లక్ష్యాల వివరాలను సెంట్‌కామ్ వెల్లడించనప్పటికీ, ఇరాన్‌లోని పలు ప్రాంతాల్లో పేలుళ్లు సంభవించినట్లు అక్కడి ప్రభుత్వ మీడియా వెల్లడించింది. ముఖ్యంగా దక్షిణ ప్రావిన్సులైన హార్మోజ్‌గాన్, ఖుజెస్థాన్‌తో పాటు పర్షియన్ గల్ఫ్‌లోని కొన్ని దీవులపై దాడులు జరిగినట్లు పేర్కొంది. క్వెష్మ్ ద్వీపంలోని నివాస ప్రాంతాలపై దాడులు జరగడంతో శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం సహాయక చర్యలు చేపట్టినట్లు తెలిపింది. కొంతకాలంగా ఇరు దేశాల మధ్య ప్రత్యక్ష దాడులకు విరామం లభించగా, తాజా ఘటనతో సైనిక చర్యలు మళ్లీ తెరపైకి వచ్చాయి. దౌత్యపరమైన ప్రయత్నాలు మరోసారి విఫలమైనట్లు ఈ పరిణామం సూచిస్తోంది. అమెరికా సైన్యం దూకుడు చర్యలకు ప్రతిస్పందనగానే తాము దాడి చేశామని ఇరాన్ గతంలో పేర్కొంది. మరోవైపు, సైనిక దాడులతో పాటు ఇరాన్‌పై నావికా దిగ్బంధనాన్ని కూడా కఠినతరం చేస్తున్నట్లు సెంట్‌కామ్ వెల్లడించింది. నౌకలను దారి మళ్లించామని, రెండు నౌకలను నిలిపివేశామని, మరో రెండు నౌకలను తనిఖీ చేశామని సెంట్‌కామ్ తెలిపింది. సైనిక, ఆర్థిక, నావికాపరమైన ఒత్తిడి ద్వారా టెహ్రాన్‌ను కట్టడి చేయాలన్న అమెరికా వ్యూహంలో భాగంగా ఈ చర్యలు కొనసాగుతున్నాయి.

## స్థానిక షైన్ హై స్కూల్ లో గ్రీన్ డే సెలెబ్రేషన్స్




**బోనకల్ జూలై 30 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రం లోని షైన్ హై స్కూల్ లో గ్రీన్ డే సంబరాలు అంబరాన్ని అంటాయి..చిన్నారుల ఆటపాటలతో పాఠశాల వాతావరణం పండుగలా మారింది... విద్యార్థులకు ప్రకృతిని పరిరక్షించే విధంగా ఎలా ఉండాలో చెబుతూ మొక్కలు నాటించారు.. పాఠశాల కరెస్పాండంట్ షేక్ అన్సర్ పాషా మాట్లాడుతూ ప్రకృతిని పరిరక్షించే విధంగా నీటిని వృధా చేయకుండా ఉండటం, ప్లాస్టిక్ నివారణ, చెట్లను నరకకుండా ఉండటం, చెత్త కుండీలు వాడటం, పరిసరాల శుభ్రత మొదలగు అంశాల మీద పూర్తిస్థాయిలో అవగాహనా పాఠశాలలో ఇస్తున్నాం అని తెలిపారు.. ఈ కార్యక్రమం లో కరెస్పాండంట్ షేక్ అన్సర్ పాషా, ప్రిన్సిపాల్ అయిటిపాముల శ్వేత, అడ్మినిస్ట్రేషన్ దేగల వేలాద్రి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రాణాలతో చెలగాటం ప్రమాదాలకు కారణమైన అండర్ డ్రైనేజ్ పనుల నిర్లక్ష్యం





**మధిర, జూలై 30 (అఖండ భూమి న్యూస్):** మధిర పట్టణంలోని 21వ వార్డులో అండర్ డ్రైనేజ్ పనుల పేరుతో రోడ్లను తవ్వి నెలలు గడుస్తున్నా, ఇప్పటికీ మరమ్మతులు చేపట్టకపోవడంతో ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పనులు పూర్తి చేయకుండా రోడ్లను వదిలేయడం వల్ల ప్రతిరోజూ ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు.ఈరోజు రోడ్డులో ఏర్పడిన భారీ గుంతలో సరుకులతో వెళ్తున్న లోడ్ ఆటో ఒరిగిపోవడం, స్థానికులు కలిసి ఎంతో కష్టపడి దానిని బయటకు తీయడం ఆ ప్రాంతంలో నెలకొన్న దయనీయ పరిస్థితికి నిదర్శనం. కొద్ది సేపటికే మరో వాహనం కూడా అదే గుంతలో ఇరుక్కుపోవడంతో ప్రజలు స్వయంగా తోసి బయటకు తీయాల్సి వచ్చింది.వర్షాకాలం కావడంతో గుంతల్లో నీరు నిలిచి అసలు రోడ్డు ఎక్కడుందో, గుంత ఎక్కడుందో తెలియని పరిస్థితి ఏర్పడింది. ప్రతిరోజూ ద్విచక్ర వాహనదారులు, మహిళలు, వృద్ధులు, చిన్నారులు ప్రాణాలను పణంగా పెట్టి ప్రయాణిస్తున్నారు. ఈ పరిస్థితి కొనసాగితే ఎప్పుడైనా ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఒకవేళ ఈ నిర్లక్ష్యం కారణంగా ప్రమాదంలో ఎవరి ప్రాణమైనా పోతే దానికి బాధ్యత ఎవరు వహిస్తారు? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు, కాంట్రాక్టర్లు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి తాత్కాలికంగా గుంతలను పూడ్చి, అనంతరం శాశ్వతంగా రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని 21వ వార్డు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ప్రజల ప్రాణాల కంటే పనుల నిర్లక్ష్యమే ముఖ్యమా? ప్రమాదం జరిగిన తర్వాత స్పందిస్తారా? లేక ముందుగానే చర్యలు తీసుకుంటారా? అని స్థానికులు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

వై ఆర్ జి కేర్ లింక్ వర్కర్ స్కీం ఉమ్మడి జిల్లా డి ఆర్పి గర్దాస్ సుధాకర్..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జూలై 30 (అఖండ భూమి న్యూస్);** సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వై.ఆర్.జి కేర్ లింకు వర్కర్ స్కీం ఉమ్మడి జిల్లా డీ. ఆర్.పి. గర్దాసు సుధాకర్ తెలిపారు. గురువారం బిబిపేట మండల కేంద్రంలోని గ్రామ సంఘం కార్యాలయంలో సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వర్షాలు కురుస్తున్నందున వివిధ రకాల సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పౌష్టికాహారం తీసుకోవాలని కోరారు. టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ వ్యాధుల నుంచి రక్షించుకోవడానికి దోమతెరలను వాడాలని తెలిపారు. చర్మవ్యాధులు, సుఖ వ్యాధులను నిర్లక్ష్యం చేయవద్దని కోరారు. ఆయా వ్యాధులపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో క్లస్టర్ లింకు వర్కర్ బాలకిషన్, గ్రామ సంఘాల ప్రతినిధులు, వివో ఏలు పాల్గొన్నారు.

## సర్పంచ్ భర్త పెత్తనానికి నిరసనగా గ్రామ పంచాయతీ సమావేశాన్ని బహిష్కరించిన వార్డు సభ్యులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జూలై 30. (అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం గజ్యానాయక్ తండా గ్రామ పంచాయతీలో సర్పంచ్ భర్త జోక్యం, పెత్తనం కొనసాగుతోందని ఆరోపిస్తూ వార్డు సభ్యులు గురువారం గ్రామ పంచాయతీ సమావేశాన్ని బహిష్కరించారు. ఈ మేరకు గ్రామ పంచాయతీ కార్యదర్శికి లిఖితపూర్వకంగా వినతిపత్రం అందజేసినట్లు వార్డు సభ్యులు పేర్కొన్నారు. వినతి పత్రంలో, గ్రామ సర్పంచ్‌గా రావుల వినోద రాజ్యాంగబద్ధంగా ఎన్నికయ్యారని, మహిళా సాధికారతలో భాగంగా మహిళలకు రాజ్యాంగం పరిపాలనలో ప్రత్యేక స్థానం కల్పించిందని పేర్కొన్నారు. అయితే గ్రామ పంచాయతీ పరిపాలనలో సర్పంచ్ భర్త జోక్యం కొనసాగుతుండగా, కార్యదర్శి కూడా చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలు, నిధుల వ్యయం వంటి అంశాల్లో గ్రామ పంచాయతీ తీర్మానం, పాలకవర్గ సభ్యుల మెజారిటీ ఆమోదం తప్పనిసరి అయినప్పటికీ వాటిని పాటించడం లేదని వార్డు సభ్యులు పేర్కొన్నారు. సర్పంచ్ భర్త పెత్తనం పూర్తిగా నిలిపివేసి, రాజ్యాంగం, చట్టాలకు అనుగుణంగా గ్రామ పంచాయతీ పరిపాలన నిర్వహించే వరకు అధికారిక సమావేశాలను బహిష్కరిస్తామని తమ వినతిపత్రంలో స్పష్టం చేశారు.

## వారం గడువులోపు భారత్ గ్యాస్ ఈ కేవైసీ చేసుకోవాలి

దోమకొండ భారత్ గ్యాస్ నిర్వాహకుడు బాసెట్టి నాగేశ్వర్..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జులై 30 (అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి జిల్లా దోమకొండ భారత్ గ్యాస్ లో ఈ కేవైసీ చేసుకొని వినియోగదారులు వారం గడువులోపు ఈ కేవైసీ చేసుకొని పత్రాలను గ్యాస్ ఏజెన్సీలో అందించాలని భారత్ గ్యాస్ దోమకొండ నిర్వాకుడు బాసెట్టి నాగేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. భారత్ గ్యాస్ వినియోగదారులకు కచ్చితంగా ఈ కేవైసీ చేసుకోవాలని అన్నారు. భారత్ గ్యాస్ పొందుతున్న ప్రతి ఒక్కరు నీకే వయసు తప్పనిసరి అన్నారు. ఏజెన్సీ పరిధిలోని అన్ని మండలాల వినియోగదారులు గడువులోపు ఈ కేవైసీ చేసుకోవాలని ప్రకటనలో పేర్కొన్నారు. నీకేవైసీ చేసుకొని వినియోగదారులకు గ్యాస్ సిలిండర్లు పొందడానికి అవకాశం ఉండదని అన్నారు. ఈ కేవైసీ చేసుకొని వినియోగదారుల పూర్తిగా బ్లాక్ అవుతాయని అన్నారు. పూర్తి వివరాల కోసం నిర్వహకులు మణికంఠ భారత్ గ్యాస్ దోమకొండ సెల్ నెంబర్ 98660 18842 నెంబర్ను సంప్రదించగలరు.

## గౌరవాని మత్తడి తూము కాలువ గండిని పరిశీలించిన తహసిల్దార్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జూలై 30 (అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి జిల్లా దోమకొండ సంగమేశ్వర్ మండలం గొట్టిముగ్గుల తూము గండిపడడంతో తాసిల్దారు, ఎంపీడీవో, సంగమేశ్వర్ సర్పంచ్ లోయపల్లి శ్రీనివాస్ రావు గురువారం పరిశీలించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గొట్టిముక్కుల గౌరవాన్ని మత్తడి కాలువ తూము దగ్గర గండిపడడంతో కాలువ నీరు సంగమేశ్వర వరకు సమీపించడంతో ఆ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రావు తో పాటు అధికారులు అప్రమత్తమై గండిని పరిశీలించారు. చెరువులోని నీరు వృధా కాకుండా గండిని పూడ్చేందుకు అధికారులు మరవత్తుల కోసం అధికారులకు సమాచారం అందించారు. ఈ కార్యక్రమంలో అధికారులు,రైతులు పాల్గొన్నారు.

# వ్యవసాయ నీటి కుంట స్థలాన్ని పరిశీలించిన అధికారులు గ్రామ సర్పంచ్



**చింతకాని, జూలై 30 (అఖండ భూమి న్యూస్):** చింతకాని మండల పరిధిలోగల తిరుమలపురం కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న వికసిత్ భారత్ గ్రామీణ్ రోజ్‌గార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) ఆధ్వర్యంలో అమలు చేస్తున్న రైతు జలనిధి (ఫార్మ్ పాండ్) పథకంపై రైతులకు అవగాహన కల్పించేందుకు చింతకాని మండలంలోని తిరుమలాపురం గ్రామంలో గురువారం రోజు బల్లి రామకృష్ణ వ్యవసాయ క్షేత్రాన్ని వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) కార్తీక్, గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, గ్రామపంచాయతీ కార్యదర్శి కొండపల్లి ఉమారాణి, గ్రామపంచాయతీ టీఏ వై. కృష్ణయ్య కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రైతులు వర్షపు నీటిని సద్వినియోగం చేసుకునేందుకు తమ వ్యవసాయ భూముల్లో రైతు జలనిధి (ఫార్మ్ పాండ్)లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో సేకరించిన నీటిని అవసరమైన సమయంలో పంటలకు వినియోగించడం ద్వారా సాగునీటి కొరతను అధిగమించవచ్చని తెలిపారు. అంతేకాకుండా భూగర్భ జలాల మట్టం పెరగడం, పంటల దిగుబడి మెరుగుపడడం, ఎండాకాలంలో కూడా సాగుకు నీటి లభ్యత ఉండడం వంటి అనేక ప్రయోజనాలు కలుగుతాయని వివరించారు.ఫార్మ్ పాండ్‌ల ద్వారా చేపల పెంపకం, పశువుల తాగునీటి అవసరాలు తీర్చుకోవడం, సూక్ష్మ సేద్యం చేపట్టడం వంటి అదనపు ప్రయోజనాలు కూడా పొందవచ్చని పేర్కొన్నారు. రైతుల భూవిస్తీర్ణాన్ని బట్టి వివిధ పరిమాణాల్లో ఫార్మ్ పాండ్‌ల నిర్మాణానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు.ఈ పథకం ద్వారా లబ్ధి పొందాలనుకునే రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌బుక్, ధరణి పత్రాలు, బ్యాంకు ఖాతా వివరాలతో గ్రామపంచాయతీ కార్యాలయం, వ్యవసాయ శాఖ అధికారులు, ఏపీఓ లేదా ఎంపీడీవో కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకుని నీటి సంరక్షణ చర్యలు చేపట్టి వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చుకోవాలని అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో గోగుల నరసింహారావు, బల్లి వీరభద్రం, మడిపల్లి రామకృష్ణ, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జులై 30 (అఖండ భూమి న్యూస్);** రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. వర్షాలు, వరదలపై సీఎస్ సంజయ్ జాజు, రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి పలు జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పలు జిల్లాల్లో అతి భారీ నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయని, ఈ వర్షాలు వరదలపై ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులంతా వారి వారి కేంద్ర కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూమ్ లు 24 గంటలు పని చేయాలని అన్నారు. జిల్లాల వారిగా కురిసిన వర్షాలు, డ్యాం లలో చేరిన నీరు, దెబ్బతిన్న, రోడ్లు వంతెనలు, చేపట్టిన సహాయ చర్యల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే పలు జిల్లాల్లో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగినట్లు సమాచారం అందితే తక్షణమే స్పందించాలని వివరించారు. గ్రామీణ స్థాయిలో ప్రజలు అప్రమత్తంగా ఉండేలా అధికారులు టామ్ టామ్ చేయాలన్నారు. పారిశుద్ధ్య పనులు నిరంతరం కొనసాగించాలని, వైద్యారోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. లోతట్టు ప్రాంతాలు, చెరువులు, కుంటలు, నదుల పరిసర ప్రాంతాలలోనికి పశుకాపరులు, మత్స్యకారులు, ఇతరులు ఎవరు వెళ్లకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. డిజిపి సి.వి. ఆనంద్ మాట్లాడుతూ, .భారీ వర్షాలు వరదల వల్ల ప్రజలు ఎవరికి ఇబ్బందులు కలగకుండా పోలీసు శాఖ వివిధ శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేస్తుందని వివరించారు. పోలీసు శాఖ తరపున అవసరమైన సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టరేట్లోని సమావేశం మందిరం నుంచి ఈ వీసీలో కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్. మాట్లాడుతూ.. ఆస్తి, నష్టం ప్రాణ నష్టం జరగకుండా చూడాలని , గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో వర్షం నీరు నిలవకుండా చూడాలని , విద్యుత్ స్తంభాలు తాకవద్దని , పశువులను సురక్ష ప్రాంతాల్లో ఉంచాలని, పురాతన భవనాలలో నివసిస్తున్న వారెవరైనా ఉంటే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్ వై గిరి, ట్రైనింగ్ కలెక్టర్ రవి తేజ. సీఈవో చందర్, డి ఆర్ ఓ పాండు. డిపిఓ మురళి,జిల్లా అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణాపై యువత అప్రమత్తంగా ఉండాలి


జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఐ. ప్రసన్న..




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జూలై 30 (అఖండ భూమి న్యూస్):** మిషన్ శక్తి పథకం కింద ఆర్కే డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి ఐ. ప్రసన్న, జిల్లా మహిళా సాధికారత కేంద్రం, సఖి కేంద్రం సంయుక్తంగా మిషన్ శక్తి పథకంలో భాగంగా గురువారం కామారెడ్డి పట్టణంలోని ఆర్కే డిగ్రీ కళాశాలలో మానవ అక్రమ రవాణా అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఐ. ప్రసన్న మాట్లాడుతూ, మానవ అక్రమ రవాణా సమాజానికి తీవ్రమైన ముప్పుగా మారుతోందని అన్నారు. అక్రమ రవాణా ఎలా జరుగుతుంది, దానికి దారితీసే ప్రధాన కారణాలు ఏమిటి, యువత ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, అనుమానాస్పద పరిస్థితులు ఎదురైనప్పుడు వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని విద్యార్థులకు వివరించారు. మాదకద్రవ్యాల వినియోగం, సెల్‌ఫోన్ వ్యసనం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు తమ జీవితంలో స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని, క్రమశిక్షణతో కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవల ప్రాధికార సంస్థ తరఫున పాల్గొన్న న్యాయవాది కె. సిద్ధిరాములు మాట్లాడుతూ. విద్యార్థులకు న్యాయపరమైన హక్కులు, మౌలిక హక్కులు, మహిళలు , పిల్లల రక్షణకు సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం కళాజాత బృందం పాటలు, ప్రదర్శనల ద్వారా మానవ అక్రమ రవాణా నివారణ, మాదకద్రవ్యాల నిర్మూలన, మహిళల భద్రత వంటి అంశాలపై విద్యార్థులను చైతన్యపరిచింది. కార్యక్రమంలో ఆర్కే డిగ్రీ కళాశాల సీఈవో జైపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ నవీన్, అమృత దత్తహరి, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నల్ల నీరు అందించడమే లక్ష్యంగా జలసిరి కార్యక్రమం





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జూలై 30 (అఖండ భూమి న్యూస్);** జలసిరి కార్యక్రమంలో భాగంగా అన్ని విధాలుగా నీటిని కాపాడుకొని అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి జలసిరి కార్యక్రమం ను గ్రామాల్లో విజయవంతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం సంగమేశ్వర్ గ్రామ సర్పంచ్ లోయపల్లి శ్రీనివాసరావు అన్నారు. గురువారం కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం సంగమేశ్వర్ గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఈ సందర్భంగా మాట్లాడారు. జలసిరి కార్యక్రమం అందరికీ అందుబాటులో ఉండే విధంగా నీటిని వినియోగంలోకి తీసుకు రావడం, అందించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కలిసి రావాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన జలసిరి కార్యక్రమం పై అవగాహన కల్పించారు. అందరి కృషితోనే అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. అనంతరం నీటి వనరులపై ప్రజలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లోయపల్లి లతా శ్రీనివాసరావు, పంచాయతీ పాలకవర్గం సభ్యులు, పంచాయతీ కార్యదర్శి సంజీవరెడ్డి, కారోబార్ శ్యామ్ కుమార్, గ్రామ పాలన అధికారి, అంగన్వాడీ టీచర్లు, వీడు అసిస్టెంట్ బట్టసత్యం, ఐకెపి సిబ్బంది, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కలర్ పాపడ్ తింటున్నారా జాగ్రత్త



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జూలై 30 (అఖండ భూమి న్యూస్);** కృత్రిమ రంగులతో చేసిన పాపడాలను తమిళనాడు సర్కార్ ఇటీవల బ్యాన్ చేసింది. వాటి వల్ల తీవ్ర ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని ఈ నిర్ణయం తీసుకుంది. సింథటిక్ కలర్స్ వాడటం వల్ల పాపడాలు జీర్ణం కావని కిడ్నీ సంబంధిత సమస్యలు వస్తాయని ఫుడ్ సేఫ్టీ అధికారులు వెల్లడించారు. దీర్ఘకాలంలో క్యాన్సర్ వచ్చే ప్రమాదం కూడా ఉందన్నారు. పిల్లల్లో అటెన్షన్ డిపి సిటీ, హైపర్ యాక్టివిటీ డిజార్డర్ (ఏడి హెచ్ డి) వచ్చే రిస్క్ ఉందని హెచ్చరించారు.

## జాతికుంటచెరువు చుట్టూ పక్కల ప్రజలు ఆపమాతంగ ఉండాలి :చైర్ పర్సన్ దావ స్వాతి రమేష్



**బెల్లంపల్లి జులై 30(అఖండ భూమి న్యూస్):** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రడగంబాల బస్తీలోని జాతికుంట చెరువును సందర్శించి అక్కడి పరిస్థితిని క్షేత్ర స్థాయిలో పరిశీలించిన బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావా స్వాతి రమేష్ బాబు, అలాగే వార్డ్ కౌన్సిలర్ కంకటి ప్రణిత-శ్రీనివాస్.ఈ సందర్భంగా చైర్ పర్సనల్ మాట్లాడుతూ...జాతికుంట చెరువులో భారీ వర్షం కారణంగా వరద నీరు భారీగా చేరడంతో పూడిక మూసుకుపోయి వరద నీరు నిండి పరిసర ప్రాంత ప్రజల ఇళ్ళలోకి చేరే ప్రమాదం ఉంచి ఉన్నందున మున్సిపల్ సిబ్బందిచే చెరువుకు మరొకవైపు గండి కొట్టి నీరును మళ్ళించడం జరిగిందన్నారు.భారీ వర్షాల నేపథ్యంలో జాతికుంట చెరువు పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్ పర్సన్ ప్రజలకు సూచించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంకటి శ్రీనివాస్, రూరల్ సీఐ హనోక్,2 టౌన్ ఎస్ఐ. తిరుపతి,బస్తీ ప్రజలు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

## భారీ వర్షాల నేపథ్యంలో భవన నిర్మాణ కార్మికులు అప్రమత్తంగా ఉండాలి

వ్యవస్థాపక అధ్యక్షులు మహామేస్త్రి మర్లు సాయి బాబు..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జూలై 30 (అఖండ భూమి న్యూస్);** గత కొన్ని రోజులుగా వర్షం సందర్భంగా మన తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షం నేపథ్యంలో భవన నిర్మాణ కార్మికులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని భవన నిర్మాణ కార్మిక సంఘం ఎల్లారెడ్డి వ్యవస్థాపక అధ్యక్షులు మహామేస్త్రి మర్లు సాయి బాబు అన్నారు. భారీ వర్షాలు కారణంగా నిర్మాణ స్థలంలో ప్రమాదం జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని అన్నారు. కార్మికుల భద్రత నిబంధనను తప్పనిసరిగా పాటించాలని ఆయన అన్నారు. భవన నిర్మాణ కార్మికులు, వర్షాలకు తడిసిన బలహీన పడిన పాత గోడలు శిధిలావస్థలో ఉన్న నిర్మాణాల వద్ద కూలిపోయే ప్రమాదం ఉండడంతో కార్మికులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని వెచ్చరించారు. ఎత్తైన భవనాలపై పనిచేసే సమయంలో తప్పనిసరిగా రక్షణగా పరికరాలు ధరించాలని పనిచేసే దగ్గర సలాక కట్ చేసే యంత్రంలో విద్యుత్ తీగలు నీటిలో నిండిన గుంతలు, జారుడు ప్రదేశాల వద్ద ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసర పరిస్థితులు మినహా భారీ వర్షాల సమయంలో పనులకు దూరంగా ఉండాలని కార్మికుల ప్రాణ భద్రతే అత్యంత ముఖ్యమని అన్నారు. గృహ యజమానులకు కూడా కార్మికుల భద్రతలకు ప్రాధాన్యత ఇస్తూ అవసరమైన తలకు టోపీ నడుము బెల్టు వివిధ అన్ని భద్రత చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. వర్షాలు అధికంగా ఉన్నాయని తగిన జాగ్రత్తలు వహించాలని హెచ్చరించారు.

## వివేకానంద విద్యా సంస్థల్లో ఘనంగా రైనీ డే వేడుకలు

--వర్షాకాల ప్రాముఖ్యత,నీటి సంరక్షణపై విద్యార్థులకు అవగాహన



**జగ్గంపేట,జూలై 30 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట శ్రీ స్వామి వివేకానంద విద్యా సంస్థల్లో రైనీ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.విద్యార్థుల్లో ప్రకృతి పట్ల ప్రేమ,పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.రంగురంగుల గొడుగులు, రెయిన్‌కోట్లు ధరించిన విద్యార్థులు వర్షాకాల విశిష్టతను ప్రతిబింబిస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు,పాటలు,నృత్యాలు,ప్రసంగాలు నిర్వహించారు.కాగితపు పడవలు తయారు చేసి నీటిలో వదులుతూ చిన్నారులు ఆనందోత్సాహాలతో వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంస్థ అధినేత డా. ఒమ్మి రఘురామ్ మాట్లాడుతూ వర్షం ప్రకృతి ప్రసాదించిన అమూల్యమైన వరమని అన్నారు.భూమిపై జీవరాశుల మనుగడకు నీరు అత్యంత అవసరమని,వ్యవసాయం,తాగునీరు పర్యావరణ సమతుల్యత వర్షాలపై ఆధారపడి ఉన్నాయని వివరించారు.ప్రతి నీటి బొట్టును సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని,నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని విద్యార్థులకు సూచించారు.వర్షపు నీటి సంరక్షణ పద్ధతులను ప్రతి ఇంట్లో ప్రోత్సహించడం ద్వారా భవిష్యత్ తరాలకు నీటి కొరత లేకుండా చూడవచ్చని తెలిపారు.వర్షాకాలంలో ఆరోగ్య పరిరక్షణపై కూడా ఆయన విద్యార్థులకు సూచనలు చేశారు. పరిశుభ్రత పాటించడం,మరిగించిన లేదా శుభ్రమైన నీటిని తాగడం, పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవడం ద్వారా వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.విద్యుత్ స్తంభాలు,తీగల సమీపంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొని నీటి సంరక్షణ,పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేశారు.విద్యార్థుల్లో అవగాహన పెంచేలా నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## రెండురోజులు ముందుగానే పెన్షన్లు పంపిణీ

బిజెపి మండల అధ్యక్షులు సబి కుమారస్వామి



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూలై 30 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం రెండురోజులు ముందుగానే పింఛన్లు పంపిణీ చేయడానికి సమాయత్తం చేసి గురువారం పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది . అందులో భాగంగా జిల్లేడు పూడు గ్రామం లో భారతీయ జనతా పార్టీ నాతవరం మండల అధ్యక్షులు సబికుమార్ స్వామి సచివాలయ సిబ్బందితో కలిసి పెన్షన్ పంపిణీలో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర లో భోగాపురం జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం ఆగస్టు 1 జరుగుతున్నందున మన దేశ గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ జీ విచ్చేయుచున్నందున రాష్ట్ర ప్రభుత్వం మన ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఒక్కరోజు ముందుగా పెన్షన్లు పంపిణీ చేయడానికి సన్నగ్గం చేయడం జరిగిందని అందులో భాగంగా ఈరోజు పెన్షన్లు ఇంటింటికి వెళ్లి అందించడం జరిగింది అలాగే ప్రతి ఒక్కరూ ఆగస్టు ఒకటవ తేదీన జరగబోయే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న మోడీ సభకు ప్రతి ఒక్కరు బయలుదేరి ఆ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు

## ఏలినో ప్రభావంపై రైతులు అపరిమితంగా ఉండాలి ఏవో రెడ్డి ఈశ్వరరావు

పంట బీమా తో రైతులుకు భరోసా ఆగస్టు 15 లోపు వారు బీమా చేసుకోవాలని సూచిన

భీమా చేసుకుంటే ప్రకృతి వైపరీత్యాల నష్టానికి రక్షణ



**రౌతులపూడి (అఖండ భూమి న్యూస్ జులై 30 ):** ఈ సంవత్సరం ఏలినో ప్రభావం ఎక్కువగా ఉంటుంది కాబట్టి వర్షాలు కూడా తక్కువగా పడటం జరుగుతుంది కాబట్టి రైతు సోదరులందరూ ఆరుతడి పంటలు (మినుములు పెసలు కందులు అదేవిధంగా మిల్లెట్స్) వేసుకోవాల్సిందిగా కోరుచున్నాను అదేవిధంగా పంట వేసిన ప్రతి రైతు ప్రధానమంత్రి పసల భీమా పథకం కింద ఇన్సూరెన్స్ కట్టుకోవాల్సిందిగా కోరుచున్నాను కాబట్టి రైతు సోదరులందరూ ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా కోరుచున్నాను.. వరి ఆగష్టు 15 చివరి తేదీ ఎకరాకి 760 రూపాయలు చెల్లించినచో కేంద్రా మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఇచ్చే ఇన్సూరెన్స్ కి రైతులందరూ అర్హులవుతారు కాబట్టి ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరడమైనది

## యనమల రామకృష్ణుడి గారి సోదరుడు ఏవి నగరం మాజీ సర్పంచ్ యనమల సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





**కాకినాడ జిల్లా తొండంగి జూలై 30 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీమంత్రి యనమల రామకృష్ణుడి గారి సోదరుడు, ఏవి నగరం మాజీ సర్పంచ్ యనమల సత్యనారాయణ దశదినకర్మ గురువారం ఏవి నగరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు టిటిడి బోర్డు సభ్యులు టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై సత్యనారాయణ చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ ఏవీ నగరం గ్రామానికి సర్పంచ్ గా, టిడిపి నాయకుడిగా ఆయన చేసిన సేవలను నెహ్రూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు, యనమల సోదరుడు యనమల నాగేశ్వరరావు, యనమల వెంకట్రావు, యనమల రాజేష్, యనమల పెద్దబాబు జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భారత్, కన్నబాబు, భూపాలపట్నం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఇంటి వద్దకే సంక్షేమం - సమస్యల పరిష్కారమే లక్ష్యం: ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





**కాకినాడగండేపల్లి, జూలై 30:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా సంక్షేమం, అభివృద్ధి ఫలాలను ప్రతి ఇంటికీ చేరవేసేందుకు చేపట్టిన "ఇంటింటికి సంక్షేమం" కార్యక్రమం గండేపల్లి మండలం యర్రంపాలెం గ్రామంలో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ, గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని, ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తున్నామని చెప్పారు. ఇంకా మిగిలి ఉన్న హామీలను కూడా త్వరలోనే అమలు చేసి ప్రజలకు మరింత మేలు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామంలో గత రెండేళ్లలో జరిగిన అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలను ఆయన ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అడపా భరత్, కన్నబాబు, ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, జనపరెడ్డి బాబు, పాలకుర్తి ఆదినారాయణ, మాజీ సర్పంచ్ దుర్గారావు, పెదపాటి శుభకర్, ముత్యాల వీరభద్రరావు, ముత్యాల భాస్కరావు తదితరులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీపై దుష్ప్రచారం రుజువు చేస్తే రాజీనామా చేస్తా-ఎమ్మెల్సీ రాజశేఖర్

--డీఎస్సీలో ఎలాంటి అక్రమాలు లేవు

--లోపాలు నిరూపిస్తే పదవి నుంచి తప్పుకుంటానని స్పష్టం

--వైసీపీ అసత్య ప్రచారాలు చేస్తోంది

--కూటమి ప్రభుత్వానికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని ఆరోపణ

--నిరుద్యోగ భృతిపై త్వరలో ముఖ్యమంత్రి స్పష్టత ఇస్తారని ప్రకటన

--పెట్టుబడులతో ఉపాధి అవకాశాల కల్పన



**కాకినాడ రూరల్, జూలై 30 (అఖండ భూమి న్యూస్):** మెగా డీఎస్సీ నియామక ప్రక్రియపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న ఆరోపణలు నిరాధారమని ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ మండిపడ్డారు.కాకినాడ రూరల్‌లో ఆయన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.డీఎస్సీ నియామకాల్లో ఎలాంటి అవకతవకలు జరగలేదని స్పష్టం చేసిన ఎమ్మెల్సీ..అక్రమాలు, లోపాలు జరిగినట్లు వైసీపీ నాయకులు నిరూపిస్తే తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడానికి సిద్ధమని సవాల్ విసిరారు.కూటమి ప్రభుత్వానికి వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయని ఆరోపించారు.డీఎస్సీ ప్రక్రియ పారదర్శకంగా జరుగుతోందని పేర్కొన్నారు.ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి,ఎన్నికల హామీల అమలుకు కట్టుబడి ఉందని తెలిపారు.ఎక్కడైనా పొరపాట్లు జరిగితే నైతిక బాధ్యత వహించేందుకు ప్రభుత్వం వెనుకాడదని స్పష్టం చేశారు.నిరుద్యోగ భృతి అంశాన్ని ప్రభుత్వం విస్మరించలేదని,యువతకు కేవలం భృతి అందించడం కంటే శాశ్వత ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు.రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తీసుకురావడం,పరిశ్రమల స్థాపన ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.నిరుద్యోగ భృతి సహా వివిధ హామీల అమలుపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు త్వరలో స్పష్టత ఇస్తారని వెల్లడించారు.అర్హులైన కొత్త లబ్ధిదారులకు వచ్చే నెల నుంచి గృహ సంబంధిత ప్రయోజనాలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తామని ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ పేర్కొన్నారు.

## ముద్రగడ కుటుంబాన్ని పరామర్శించిన బీసీవై అధినేత బోడె రామచంద్ర యాదవ్

ముద్రగడ సమాధి వద్ద నివాళులు..

విజయవాడలో ముద్రగడ విగ్రహం

ఏర్పాటు చేస్తామని ప్రకటన





**కిర్లంపూడి, జూలై 30 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా కిర్లంపూడిలో మాజీ మంత్రి,కాపు కాపు ఉద్యమ నేత, స్వర్గీయ ముద్రగడ పద్మనాభం కుటుంబ సభ్యులను బీసీవై పార్టీ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ పరామర్శించారు.అనంతరం ముద్రగడ కుమారుడు,ప్రత్తిపాడు వైసీపీ ఇన్‌చార్జి ముద్రగడ గిరిబాబుతో కలిసి ముద్రగడ సమాధి వద్ద పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా బోడె రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ పెద్దాయన ముద్రగడ పద్మనాభం లేని లోటు ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలకు తీరనిదన్నారు.జాతి అభ్యున్నతి,ప్రజల హక్కుల సాధన కోసం జీవితాంతం రాజీలేని పోరాటం చేసిన మహానాయకుడిగా ఆయనను కొనియాడారు.నాలుగేళ్ల క్రితం ముద్రగడను కలిసినప్పుడు తనపై ఎంతో ప్రేమ,ఆప్యాయతలు చూపించారని గుర్తు చేసుకున్నారు.ఎలాంటి పదవులను ఆశించకుండా ప్రజల కోసం,సామాజిక న్యాయం కోసం అంకితభావంతో పనిచేసిన అరుదైన నాయకుడిగా ముద్రగడ నిలిచారని పేర్కొన్నారు.ముద్రగడ ఆశయాలను కొనసాగిస్తూ ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగుతామని తెలిపారు.విజయవాడలో ముద్రగడ పద్మనాభం విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.ముద్రగడ ఆశయాలను కొనసాగించే శక్తి,సంకల్పం ఆయన కుమారులకు కల్పించాలని భగవంతుడిని ప్రార్థించారు.ఆయన పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందని,ముద్రగడ సేవలను ప్రజలు చిరకాలం గుర్తుంచుకుంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఠాపురం,ప్రత్తిపాడు నియోజకవర్గ బీసీవై పార్టీ అధ్యక్షులు శీరం శ్రీను,గొంప శివకుమార్,బీసీవై జిల్లా కన్వీనర్ రాయుడు నాగేశ్వరావు,రాష్ట్ర పిఏసి సభ్యులు అత్తిలి రాజు,గొల్లప్రోలు మండల బీసీవై కన్వీనర్ మోరుకుర్తి శివ,నాయకులు తోట రామకృష్ణ,గౌతు స్వామి,నైదాన రఘు,సానబోయిన ఆదిబాబు,కుండల శ్రీను తదితరులు పాల్గొన్నారు

## సామాజిక సమైక్యతకు శ్రీ గురు రవిదాస్ మహారాజ్ బోధనలు ఆదర్శం -- చిలుకూరి రామ్‌కుమార్





**ఏలూరు(అఖండభూమి న్యూస్ జులై 30):** సంత్ శిరోమణి శ్రీ శ్రీ గురు రవిదాస్ మహారాజ్ 650వ జయంతి సందర్భంగా ఏలూరు జిల్లా నూజివీడులో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ ఏలూరు జిల్లా ఇన్‌చార్జి చిలుకూరి రామ్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుల వివక్ష లేని సమాజ నిర్మాణం, సామాజిక సమైక్యత, సమానత్వం కోసం శ్రీ గురు రవిదాస్ మహారాజ్ చేసిన సేవలు, బోధనలు నేటి సమాజానికి సైతం మార్గదర్శకమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరిస్తూ సమరసతతో కూడిన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## రెండు రోజులు ముందు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

నాతవరం కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు అప్పిరెడ్డి మాణిక్యం



**నాతవరం జూలై 30 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరాంధ్ర లో జాతీయ పౌర విమానాలయ శాఖ ఆధ్వర్యంలో భోగాపురం నందు జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించుటకు ఆగస్టు ఒకటో తేదీన మన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు మన దేశ గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చేసి ఉన్నందున ముందుగా మన ఉత్తరాంధ్ర జిల్లాలలో రెండు రోజులు ముందుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయాలని ఆదేశాల మేరకు గురువారం నాతవరం గ్రామంలో నాతవరం కోఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు మాణిక్యం ఆధ్వర్యంలో పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో జాతీయ పౌర విమానయాల య ఆశ్రయం భోగాపురంలో ఏర్పాటు చేయడం మన ప్రాంత ప్రజలకు ఎంతో ఆనందదాయకం ఉందని ఆ కార్యక్రమానికి మన ప్రాంత ప్రజలు యావన్మంది విచ్చేసి విజయవంతం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పిన్ని రెడ్డి జోగారావు శెట్టి స్వామి నాయుడు హై టీడీపీ నాతవరం మండల కన్వీనర్ శెట్టి గోపి గొర్లి లావ తదితరులు పాల్గొన్నారు

## బార్లపూడి క్రాంతిని పరామర్శించిన చదలవాడ బాబీ దంపతులు

రాజమండ్రిలో ముద్రగడ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు...



**కిర్లంపూడి,జూలై 30 (అఖండ భూమి న్యూస్):** రాజమహేంద్రవరంలో జనసేన నాయకురాలు బార్లపూడి క్రాంతిని కిర్లంపూడి సొసైటీ మాజీ అధ్యక్షుడు చదలవాడ బాబీ,మహాలక్ష్మి దంపతులు పరామర్శించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి,కాపు ఉద్యమ నేత స్వర్గీయ ముద్రగడ పద్మనాభం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసిన చదలవాడ బాబీ దంపతులు,క్రాంతిని పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో చదలవాడ ప్రభాకర్ రావు (పెద్దబాబీ),చిక్కాల కల్కిభగవాన్,యల్లపు శివ,బొలిశెట్టి దొర,సాదే నవీన్,దూడల ప్రసాద్,నంది రాజా తదితరులు పాల్గొన్నారు.

## నాతవరం నుండి తాండవ తార్ రోడ్డు పనులు శరవేగంగా స్పీకర్ అయ్యన్న చొరవతో



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూలై 30 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల నాతవరం నుండి తాండవ రిజర్వాయర్ కు పోవు దారి మార్గం ఏడు కిలోమీటర్లు గత ఐదేళ్లగా అస్తవ్యస్తంగా గోతుల మయం అయ్యి రాకపోకలకు ఇబ్బందికరంగా మారడంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగా గత కొద్ది కాలంగా స్పీకర్ అయ్యన్న చొరవతో నాతవరం నుండి తాండవ వరకు తారు రోడ్డు పనులకు మూడు కోట్లు 50 లక్షలు సుమారు నిధులు మంజూరు చేయగా రోడ్డు పనులు పూర్తి చేస్తున్న సమయంలో గత టెండర్లు నిధులకు ఎక్కువ వ్యయం కావడంతో కొంతకాలం తార్ రోడ్డు పనులు నిలిపివేయడం జరిగింది . ఇది తెలుసుకున్న అయ్యన్నపాత్రుడు మరల దానికి సరిపడా నిధులను మంజూరుకు సిఫార్సు చేయగా మరల శరవేగంగా తారు రోడ్డు పనులు జరుగుతున్న తరుణంలో మండలంలో గల ప్రజలతోపాటు గొలుగొండ నాతవరం మండల సరిహద్దు రోడ్డు పనులు వేగవంతం అవడం వలన ఇరు మండలాల ప్రజల ప్రయాణాల అవసరార్థం ఎంతో సులభతరంగా ఉంటుందని ఇటువంటి రోడ్లు నిర్మాణంలో శరవేగంగా నిధులు మంజూరు చేసి మన ప్రాంత అభివృద్ధికి కృషిచేసిన అయ్యన్నపాత్రుడు కి వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఇరువర్గాల మండలాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## అకిరా సామాజిక బాధ్యత తుని ట్రాఫిక్ నియంత్రణకు 10 భారీకేడ్లను అందించిన అకిరా కంటి ఆసుపత్రి యజమాన్యం



**తుని (అఖండభూమి న్యూస్ ప్రతినిధి లోవరమేష్ జులై 30):** తుని పట్టణంలో ఇటీవల ప్రారంభమైన అకీరా కంటి ఆసుపత్రి సామాజిక బాధ్యతతో తుని ట్రాఫిక్ నియంత్రణకు వినియోగించే 10 బారికేడ్లను అందించింది. ఈ బారికేడ్లను గురువారం పట్టణ సీఐ గీతా రామకృష్ణకు కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ కావ్య ఆధ్వర్యంలో సిబ్బంది అందజేశారు. ఈ సందర్భంగా అకీరా కంటి ఆసుపత్రి యాజమాన్యానికి పట్టణ సీఐ గీతా రామకృష్ణ అభినందనలు తెలిపారు.. సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి బారికేడ్లను అందించడం ప్రశంసనీయమన్నారు. అలాగే పట్టణంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు సంబంధించి ఏమైనా సంస్థలు ముందుకు వచ్చి సహకారం అందించాలని ఆయన కోరారు.

## బిఎల్ఏ 2 సమావేశం నిర్వహించిన ఏలూరు జిల్లా బిజెపి ఇంచార్జ్ రామ్ కుమార్





**ఏలూరు (అఖండభూమి న్యూస్ జులై 30):** ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గంలో బీఎల్ఏ-2 కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏలూరు జిల్లా ఇన్‌చార్జి చిలుకూరి రాంకుమార్ మాట్లాడుతూ, బీఎల్ఏ-2 కార్యకర్తలు బూత్ స్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలు, సంస్థాగత బలోపేతంలో వారి పాత్ర, ఓటరు జాబితా నిర్వహణ ప్రాముఖ్యతపై వివరంగా అవగాహన కల్పించారు. ప్రతి బూత్‌లో పార్టీని మరింత బలోపేతం చేయడానికి బీఎల్ఏ-2 కార్యకర్తలు సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## టీడీపీ డోర్ టు డోర్ కార్యక్రమం - 13వ వార్డు లో



**రేపల్లె జులై 30 ( రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి:** సిహెచ్ రాంబాబు. అఖండ భూమి న్యూస్ )కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి అయిన సందర్భంగా నగరంలోని 13వ వార్డు లో విజయవంతంగా నిర్వహించబడినట్లు టీడీపీ వర్గాలు తెలిపారు. "డోర్ టు డోర్" కార్యక్రమంలో మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ గారి కుటుంబ సభ్యులతో పాటు నియోజకవర్గ పరిశీలకులు శ్రీమతి అన్నాబత్తుని జయలక్ష్మి మరియు స్థానిక కూటమి నాయకులు భాగస్వామ్యం అయ్యారు. ఈ కార్యక్రమం ద్వారా గడపగడపకు చేరి పౌరులకు కూటమి ప్రభుత్వపు సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ముఖ్యంగా రైతు సంక్షేమం, ఉపాధి అవకాశాలు, విద్యా ప్రయోజనాలు, ఆరోగ్య సేవలు మరియు మహిళలకి ప్రత్యేకంగా అందుతున్న పథకాలపై సమాచారం అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందే పథకాల యొక్క వివరాలు కలిగిన కరపత్రాలు కూడా పౌరులకు పంపిణీ చేయబడ్డాయి. మంత్రివర్యుల సోదరుడు అనగాని శివప్రసాద్, నియోజకవర్గ పరిశీలకులు శ్రీమతి అన్నాబత్తుని జయలక్ష్మి గారు మరియు స్థానిక పార్టీ నాయకులు ప్రజల ప్రశ్నలకు సమాధానములు ఇచ్చి, సమస్యలపై తక్షణ చర్యల గురించి వివరించారు. స్థానికుల నుంచి పాఠశాల భవన నిర్మాణం, పానీయం మరియు ప్లంబింగ్ సమస్యలు, రోడ్డు మరమ్మత్తులపై ప్రతిపాదనలు స్వీకరించబడ్డాయి. పార్టీ డోర్ టు డోర్ కార్యక్రమం ద్వారా ప్రజల దగ్గరకి వెళ్లి వారి సమస్యలను ముందు తరగతిలో ఉన్న వారికి చేరవేస్తున్నాము. ప్రభుత్వ పనితీరు గురించి సజావుగా సమాచారం అందించడం వల్ల పౌరులలో విశ్వాసం పెరుగుతుంది." కార్యక్రమం విజయవంతంగా సాగినందుకు స్థానిక నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపినారు.

## ప్రధానమంత్రి ఫసల్ బీమా ప్రీమియం చెల్లింపుకు ఈ నెల 31 వరకే ఛాన్స్. AO రామమ్మ



**మాచవరం జూలై 30 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలంలోని అన్ని గ్రామాల రైతులు ప్రధానమంత్రి ఫసల్ బీమా ప్రీమియంను ఈనెల 31వ తేదీ గల చెల్లించుకోవాలని మాచవరం మండల వ్యవసాయ అధికారి రామమ్మ సూచించారు. గురువారం మాచవరం రైతు సేవా కేంద్రంలో మాట్లాడుతూ కంది మిరప పత్తి పంటలకు ఈనెల 31 వరకే పసల్ బీమా పథకం ప్రీమియం చెల్లించాలని వరి పంటకు ఆగస్టు 15 వరకు చెల్లించవచ్చునన్నారు. వరి పంటకు 80 రూపాయలు పత్తి పంటకు 19 కంది పంటకు 40 రూపాయలు మిరప పంటకు 360 రూపాయల ప్రీమియంను వ్యవసాయ సీజన్కు చెల్లించాలన్నారు. ఈ ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకంలో చేరటం వల్ల ఏలినోవా ప్రభావం వల్ల పంట దిగుబడి శాతం తక్కువ వచ్చిన పంట నష్టం జరిగిన సమయంలో ఈ బీమా ఉపయోగపడుతుందన్నారు రైతులు ఆయా సర్వీస్ సెంటర్లో పట్టాదారు పాసుపుస్తకం ఆధార్ బ్యాంకు ఎకౌంటుతో కలిపి ఈ ప్రీమియంను చెల్లించుకోవాలన్నారు రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వ్యవసాయ అధికారి రామమ్మ సూచించారు

## యానాంలో జర్నలిస్టుపై కాంట్రాక్టర్ దాడి

పోలీసులకు ఫిర్యాదు...





**యానం జూలై 30 (అఖండ భూమి న్యూస్):** యానాం నియోజవర్గం అయిన నల్ల చెరువుకు ప్రజాధనంతో నిర్మిస్తున్న రక్షణగోడ పనుల్లో నాణ్యతా లోపాలను వీడియో చిత్రీకరిస్తున్న సమయంలో తనపై కాంట్రాక్టర్ మట్టపర్తి గణేష్ అతని బావమరిది పెద్దింశెట్టి రాజా దాడిచేశారని అఖండభూమి పత్రిక యానాం నియోజకవర్గ ప్రతినిధి మండపాక సత్యనారాయణ ఆరోపించారు... బుధవారం ఉదయం నల్లచెరువు వద్ద నిర్మాణ పనులను చిత్రీకరిస్తుండగా కాంట్రాక్టర్ మట్టపర్తి గణేష్ అతని బావమరిది పెద్దింశెట్టి రాజా తనపై దాడి చేశారని తెలిపారు.. సుమారు నాలుగు నిమిషాల పాటు రెండు చెంపలపై కొట్టడంతో పాటు జేబులో ఉన్న నగదు, సెల్ఫోన్ లాక్కొని అసభ్య పదజాలంతో దూషించారని ఆరోపించారు. ఘటన సమయంలో పనులను పర్యవేక్షించాల్సిన ప్రజాపనుల శాఖ జె. ఇ మరియు వర్క్ ఇన్స్పెక్టర్ పని జరుగుచోట లేరని,ఎటువంటి సాంకేతిక పరిజ్ఞానం లేని ఒక ఎం.టి.ఎస్ నేరేళ్ళ ఉద్యోగి మాత్రమే విధుల్లో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. దాడిలో ఎడమ చెవికి గాయమై వినికిడి సమస్య ఏర్పడిందని, ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందిన్నట్లు తెలిపారు. పోలీసులకు సమాచారం ఇచ్చినా తనకు న్యాయం జరగడం లేదని, నిందితులకే అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈఘటనపై యానాం ఎస్పీ,సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, పుదుచ్చేరి డి.జి.పి, డి.ఐ.జి, ఎస్.ఎస్.పి లకు ఫిర్యాదు చేయనున్నట్లు మండపాక సత్యనారాయణ తెలిపారు.

## దేవస్థానం గోశాల సిబ్బందికి దుస్తుల పంపిణీ





**శ్రీశైలం జూలై 30 (అఖండ భూమి న్యూస్):** మాధురి చౌదరి, విజయవాడ వారు ఆలయం నందు విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య మరియు గోశాల సిబ్బందికి దుస్తులను పంపిణీ చేయవలసినదిగా కోరుతూ 300లకు పైగా దుస్తులను దేవస్థానానికి పంపించడం జరిగింది. వీటిని కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయములో ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్నాయుడు, కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు గోశాలలో పని చేస్తున్న సిబ్బందికి మరియు ఆలయ పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న సిబ్బందికి ఒక్కొక్కరికి రెండు జతల చొప్పున దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి అధ్యక్షులు మాట్లాడుతూ మాధురి చౌదరి వారు సిబ్బందికి దుస్తులను పంపడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ దుస్తులు అందజేసిన దాతకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో సహాయ కార్యనిర్వహణాధికారి జి. స్వాములు,పర్యవేక్షకులు డి.మల్లికార్జునుడు తదితర సిబ్బంది పాల్గొన్నారు

## దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యం. ఎమ్మెల్యే యరపతినేని






**మాచవరం జూలై 30 (అఖండ భూమి న్యూస్):** గ్రామాల్లో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలను పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. గురువారం దాచేపల్లి తహసిల్దార్ కార్యాలయంలో రెవిన్యూ అధికారుల సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజల నుంచి రైతుల నుంచి వచ్చిన అర్జీలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. భూ సమస్యల వల్లే పల్నాడులో కక్షలు కార్పన్యాలు పెరిగాయని వాటిని సరి చేసేందుకే ప్రతి మండల హెడ్ క్వార్టర్ లో రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి రైతుల సమస్యలు అలాగే భూ సమస్యలను పరిష్కరిస్తున్నామని ఎమ్మెల్యే యరపతినేని అన్నారు. ఈ కార్యక్రమంలో గురజాల ఆర్డీవో మురళీకృష్ణ దాచేపల్లి తహసిల్దార్ శ్రీనివాసరావు వివిధ శాఖల అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు

# ఏళ్ల తరబడి వివిధ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికులకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలి:ఎస్. నాగేంద్ర కుమార్

శాశ్వత స్వభావం గల పనులు చేస్తున్న ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులు గా గుర్తించాలి

కార్మికుల న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు ఉద్యమం కొనసాగుతుంది -- సిఐటియు








**అనంతపురం,(ఏబీ నెట్వర్క్ ) జూలై 30 (అఖండ భూమి న్యూస్):** ఏళ్ల తరబడి ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, ప్రభుత్వంలోని అన్ని శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ ఆసుపత్రులు, విశ్వవిద్యాలయాలు, అలాగే ప్రైవేట్ మరియు అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, ఎన్ఎంఆర్, డైలీవేజ్, ఫిక్స్డ్ పే, గౌరవ వేతనం తదితర ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) అనంతపురం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు అనంతపురం మున్సిపల్ కార్యాలయం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం కలెక్టర్ కార్యాలయం ఎదుట మహాధర్నా నిర్వహించారు.

**ఈ మహాధర్నాకు సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.వి. నాయుడు అధ్యక్షత వహించారు.**

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని కార్మికులు, ఉద్యోగులు రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, వారి వేతనాలు జీవన వ్యయానికి అనుగుణంగా లేకపోవడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమన్నారు. నిత్యావసర వస్తువులు, విద్య, వైద్యం, గృహ అద్దెలు, రవాణా తదితర ఖర్చులు గణనీయంగా పెరిగిన నేపథ్యంలో, ప్రస్తుతం అమలులో ఉన్న వేతనాలు కార్మిక కుటుంబాల కనీస అవసరాలను కూడా తీర్చలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. దేశంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ఉన్నతాధికారుల వేతనాలు, భత్యాలు కాలానుగుణంగా సవరించబడుతున్నప్పుడు, ప్రభుత్వ శాఖల్లో, ప్రభుత్వ ఆసుపత్రుల్లో, విశ్వవిద్యాలయాల్లో, స్థానిక సంస్థల్లో, పరిశ్రమల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికుల వేతనాలు ఎందుకు సవరించడం లేదని ప్రశ్నించారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన వైఖరి వెల్లడించాలని, ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని కోరారు. రాష్ట్రంలోని 71 షెడ్యూల్డ్ పరిశ్రమలు సహా అన్ని రంగాల కార్మికులకు నెలకు రూ.26,000 అవసరాధారిత కనీస వేతనం ప్రకటించాలని, ప్రతి కార్మికునికి పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ, పెన్షన్, ప్రమాద బీమా మరియు ఇతర సామాజిక భద్రతా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ శాఖల్లో శాశ్వత స్వభావం గల పనులు చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పు మేరకు శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి ఆ తీర్పును తక్షణమే అమలు చేయాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం సూత్రాన్ని అమలు చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసి, కార్మికులకు రక్షణ కల్పించే కార్మిక చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలని, కనీస వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ, బోనస్ తదితర చట్టబద్ధమైన హక్కులను అమలు చేయని యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ. నల్లప్ప, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆ. చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన డిమాండ్లకు తమ పూర్తి మద్దతు ప్రకటించి, ప్రభుత్వం వెంటనే సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. చివరగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ, కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత విస్తృతం చేస్తామని, అవసరమైతే తదుపరి దశ పోరాటాలను ప్రకటిస్తామని హెచ్చరించారు. అవసరాధారిత కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, శాశ్వతీకరణ, సామాజిక భద్రత అమలయ్యే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు నాగభూషణ్, నాగరాజు, తిరుమలేశు, లక్ష్మీ నరసమ్మ, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు మధు, శివప్రసాద్, నూర్ భాషా, 108 ఉద్యోగుల యూనియన్ నాయకులు జయరాజ్, నాగేంద్ర, 102 ఉద్యోగుల యూనియన్ నాయకుడు నాగేష్, ఆర్టీసీ నాయకుడు అనిల్, వ్యవసాయ మార్కెటింగ్ ఉద్యోగుల నాయకుడు పవన్, శ్రీరామ్ రెడ్డి వాటర్ వర్క్స్ యూనియన్ నాయకులు ఎర్రి స్వామి, భాష, సత్యసాయి వాటర్ వర్క్స్ యూనియన్ నాయకులు వన్నూరప్ప, శ్రీరాములు, స్టాఫ్ నర్స్ సంగం నాయకులు శ్రీదేవి ప్రశాంతి,ఎన్హెచ్ఎం నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రామలింగ, ఎంఈఓ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల నాయకుడు లక్ష్మీనారాయణ, ఎస్-ఎస్ఏ నాయకురాలు అరుణ, పారా మెడికల్ నాయకుడు శరత్, సెకండ్ ఏఎన్ఎం నాయకురాలు ప్రభావతి, ఎంఎన్ఓ--ఎఫ్ఎన్ఓ నాయకుడు కిష్ట, డీఎం అండ్ హెచ్ఓ ఉద్యోగుల నాయకుడు త్రిలోకనాథ్, మెడికల్ కాలేజీ యూనియన్ నాయకులు స్వప్న, ఓబులేసు, రాయదుర్గం నుండి మల్లికార్జున, గుంతకల్లు నుండి నాగరాజు, తాడిపత్రి నుండి ఉమా గౌడ్, గోపాల్, వెంకటనారాయణ, ఎన్టీఆర్ శ్రీనివాసులు తదితర నాయకులు, కార్యకర్తలు, వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, పరిశ్రమల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాధర్నాను విజయవంతం చేశారు.

# 2.66 లక్షల పింఛనుదార్లకు రూ.116.72 కోట్ల పంపిణీకి సిద్ధం

ఆగస్టు 1 న పింఛన్ల పంపిణీకి పటిష్ట ఏర్పాట్లు

ఆగస్టు నెలలో 221 కొత్తగా స్పౌజ్ పింఛన్లు

తొలి రోజే నూరు శాతం పింఛన్ల పంపిణీకి కృషి

కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



**కాకినాడ, అఖండభూమి న్యూస్ జులై 30);** 2026 ఆగస్టు నెల 1 ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణి కార్యక్రమం సజావుగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ గురువారం జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు సామాజిక భద్రత కింద జిల్లాలోని వయోవృద్ధులకు, దివ్యాంగులకు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు, ఇతర పింఛనుదార్లకు కలిపి 2,66,152 మందికి రూ.116.72 కోట్లు పంపిణీకి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. శనివారం ఉదయం 6.30 గంటల నుంచే లబ్దిదారుల ఇంటి వద్దనే సచివాలయం సిబ్బంది సొమ్ములనూ అందించాలి అన్నారు. అదేవిధంగా ఆగస్టు నెలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 221 స్పౌజ్ పింఛనులు మంజూరు చేసిందన్నారు. తొలి రోజే 100 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేసేలా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో మండలాల వారీగా గండేపల్లి మండలంలోని 8,190 మంది పింఛనుదారులకు రూ.3.63 కోట్లు, గొల్లప్రోలు మండలంలోని 7,455 మందికి రూ.3.27 కోట్లు, గొల్లప్రోలు పట్టణ ప్రాంతంలో 2,794 మందికి రూ. 1.21 కోట్లు, జగ్గంపేట మండలం 11,775 మందికి రూ.5.26 కోట్లు, కాజులూరు మండలం 9,636 మందికి రూ.4.2 కోట్లు, కాకినాడ గ్రామీణ మండలంలో 17,961 మందికి రూ.7.82 కోట్లు, కాకినాడ పట్టణ మండలంలోని 28674 మందికి రూ.12.6 కోట్లు, కరప మండలంలోని 11,023 మందికి రూ.4.81 కోట్లు, కిర్లంపూడి మండలంలోని 10,794 మందికి రూ.4.85 కోట్లు, కోటనందూరు మండలంలోని 7,526 మందికి రూ.3.3 కోట్లు, కొత్తపల్లి మండలంలోని 12,180 మందికి రూ.5.21 కోట్లు, పెదపూడి మండలంలోని 10,150 మందికి రూ.4.36 కోట్లు, పెద్దాపురం మండలంలోని 11,341మందికి రూ.4.91 కోట్లు, పెద్దాపురం పట్టణంలోని 5,905 మందికి రూ.2.59 కోట్లు, పిఠాపురం మండలంలోని 10,771 మందికి రూ.4.62 కోట్లు, పిఠాపురం పట్టణంలోని 5518 మందికి రూ.2.41 కోట్లు, ప్రతిపాడు మండలం 11267 మంది పింఛను దారులకు రూ.5 కోట్లు, రౌతులపూడి మండలంలోని 7,769 మందికి రూ.3.42 కోట్లు, సామర్లకోట మండలంలోని 11,326మందికి రూ.4.91 కోట్లు, సామర్లకోట పట్టణంలోని 6,133 మందికి రూ.2.7 కోట్లు, శంఖవరం మండలంలోని 7,371మందికి రూ.3.22 కోట్లు, తాళ్ళరేవు మండలంలోని 11,205 మందికి రూ.4.92 కోట్లు, తొండంగి మండలంలోని 12,158 మందికి రూ.5.39 కోట్లు, తుని మండలంలోని 11,993 మందికి రూ.5.31 కోట్లు, తుని పట్టణంలోని 5,163 మందికి రూ. 2.32 కోట్లు, ఏలేశ్వరం మండలంలోని 6,485 మందికి రూ.2.89 కోట్లు, ఏలేశ్వరం పట్టణంలోని 3,589 పింఛనుదార్లకు రూ.1.58 కోట్లు చొప్పున జిల్లా వ్యాప్తంగా మొత్తం 2,66,152 పింఛను దార్లకు రూ.116.72కోట్ల నగదును ఆగస్టు 1న పంపిణీ చేయనున్నట్టు జిల్లా కలెక్టర్ వివరించారు. జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ సకాలంలో పూర్తి చేసేలా అధికారులు, కింది స్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుని పింఛన్ల పంపిణీ విజయవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# క్షేత్ర పరిధిలోని సిద్ధ రామప్ప వాణిజ్య సముదాయ దుకాణదారులతో సమావేశం









**శ్రీశైలం జూలై 30 (అఖండ భూమి న్యూస్):** ప్రజల వద్దకే సమస్యల పరిష్కారం'అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లుగా ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతు గుంట రమేష్నాయుడు అన్నారు. ఇందులో భాగంగా క్షేత్రపరిధిలో పలుచోట్ల స్వయంగా వెళ్లి అక్కడి స్థానికులను కలిసి సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ధర్మకర్తల మండలి అధ్యక్షులు సంబంధిత విబాగాల దేవస్థానం అధికారులతో కలిసి స్థానిక దుకాణదారులతో సమావేశమయ్యారు. సిద్ధిరామప్ప వాణిజ్య సముదాయం నందు ఈ సమావేశాన్ని నిర్వహించబడింది.ఈ సందర్భంగా దుకాణదారులు వారి సమస్యలను ధర్మకర్తల మండలి అధ్యక్షుల వారికి విన్నవించుకున్నారు. వెంటనే స్పందించిన ధర్మకర్తల మండలి అధ్యక్షుల వారు అక్కడిక్కడే సంబంధిత అధికారులకు పలు ఆదేశాలు ఇచ్చారు. ముఖ్యంగా సిద్ధిరామప్ప వాణిజ్య సముదాయంలో పారిశుధ్యనిర్వహణ, భద్రతా ఏర్పాట్లు , వాణిజ్య సముదాయం చుట్టూ ప్రహరితరహాలో చైన్లింక్ మెష్ ఏర్పాటు, మురుగునీటి పారుదల మొదలైన అంశాల గురించి దుకాణదారులు అధ్యక్షుల వారి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ధర్మకర్తల మండలి అధ్యక్షులు అధికారులతో మాట్లాడుతూ సమస్యల పరిష్కరానికి ఎటువంటి ఆలస్యం లేకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా దుకాణ సముదాయంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింతగా మెరుగుపరచాలన్నారు. సంబంధిత విభాగాల వారు రోజువారిగా పరిశీలన చేస్తూ పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని పారిశుద్ధ్య విభాగాన్ని ఆదేశించారు. అదేవిధంగా మూడుషిష్టులలో తగినంత భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేయాలని ముఖ్యభద్రతాధికారికి సూచించారు. వాణిజ్య సముదాయం చుట్టూ చైన్లింక్ మెష్ ఏర్పాటుకు అంచనాలను రూపొందించాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. వాణిజ్య సముదాయం సమీపంలో మురుగునీటి పారుదల వ్యవస్థకు అవసరమైన మరమ్మతులను వెంటనే చేయాలని కూడా ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమములో పారిశుద్ధ్య విభాగపు సహాయ కార్యనిర్వహణాధికారి బి.మల్లికార్జునరెడ్డి, రెవిన్యూ విభాగపు సహాయ కార్యనిర్వహణాధికారి సి.హెచ్. శ్రీనివాసరెడ్డి, పర్యవేక్షకులు డి. రాధాకృష్ణ,యం. శ్రీనివాసరావు,సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## డోన్ పట్టణంలోని దొరపల్లి వెళ్లే దారి రైల్వే ట్రాక్ పై డోన్ డిపో ఆర్టీసీ డ్రైవర్ రసూల్ ఆత్మహత్య.



**జూలై 30 (అఖండ భూమి న్యూస్):** రసూల్ డోన్ పట్టణ టీచర్స్ కాలనీలో నివాసం పోస్టుమార్టం నిమిత్తం డోన్ ప్రభుత్వా ఏరియా ఆసుపత్రిలో మృతదేహం ఆర్టీసీ డ్రైవర్ రసూల్ చావుకు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది

## 4వ రోజు ప్రతి ఇంటికీ ప్రభుత్వ సంక్షేమం వివరించిన డోన్ టీడీపీ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి



**జూలై 30 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "2 ఏళ్ల నమ్మకం -- సంక్షేమం, అభివృద్ధి -- ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమం నాలుగో రోజు ప్యాపిలి మండలంలోని అలేబాద్ తండా గ్రామంలో విశేష ప్రజాదరణతో కొనసాగింది. ఈ కార్యక్రమంలో డోన్ ఎమ్మెల్యే శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొని ఇంటింటికీ వెళ్లి గ్రామ ప్రజలను ఆప్యాయంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఎలా ఉపయోగపడుతున్నాయో ఎమ్మెల్యే వివరించారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.గ్రామస్తుల సమస్యలు, అవసరాలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలు ప్రతి కుటుంబానికి చేరేలా పార్టీ శ్రేణులు మరింత చురుకుగా పనిచేయాలని ఎమ్మెల్యే గారు పిలుపునిచ్చారు.

## పిన్నెల్లి లో టిడిపి సంక్షేమ పథకాలపై ఇంటింటి ప్రచారం. రామిరెడ్డి



**మాచవరం జూలై 30 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం పిన్నెల్లి గ్రామంలోని కూటమి ప్రభుత్వం రెండేళ్లు అమలు చేసిన సంక్షేమ పథకాలపై స్థానిక ఎస్సీ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు రామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జాతీయ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ గురజాల ఎమ్మెల్యే ఎరపతినేని శ్రీనివాసరావు ఆదేశాలతో ఈ ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు గతంలో ఫ్యాక్షన్ గ్రామంగా ఉన్న పిన్నెల్లి గ్రామాన్ని గురజాల ఎమ్మెల్యే ఎరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎంతో అభివృద్ధి చేశారని ఈరోజు గ్రామాల్లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.0 మై టిడిపి యాప్ కూటమి ప్రభుత్వం రెండేళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం కార్యక్రమంలో భాగంగా ఈ ప్రచారం నిర్వహించామన్నారు ప్రతి కుటుంబానికి సంక్షేమం ప్రతి ప్రాంతానికి సమాన అభివృద్ధి ప్రజల భవిష్యత్తుకు భరోసా లభిస్తుందంటే అది కూటమి ప్రభుత్వం వల్లే సాధ్యమన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి యూనిట్ ఇన్చార్జి తాళ్లూరి సురేష్ చందు 156 బూత్ ఇన్చార్జి రాయపాటి ఇస్రాయిల్ బూసి గంగులు ఏసు పొంగు చంద్రశేఖర్ వినుకొండ రాంబాబు టిడిపి నాయకులు దస్తగిరి చింతల అన్నారావ్ రాయపాటి చైనా దానయ్య ఎర్రం పిచ్చారావు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సున్నిపెంటలో ఈనెల 31న ప్రజా సమస్యల పరిష్కార వేదిక

"వన్ మంత్ - ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహణ



**నంద్యాల, సున్నిపెంట జూలై 30 (అఖండ భూమి న్యూస్):** జిల్లా పరిపాలన ప్రజలకు మరింత చేరువ కావడం, స్థానిక సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించడం లక్ష్యంగా చేపట్టిన "వన్ మంత్ - ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా ఈ నెల 31వ తేదీన శ్రీశైలం నియోజకవర్గంలోని సున్నిపెంటలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కృష్ణవేణి (రెడ్డివారి) కల్యాణ మండపంలో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరిస్తారని తెలిపారు. వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అర్జీలను స్వీకరించి, సంబంధిత శాఖల ద్వారా తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు హాజరై ప్రజల సమస్యలను నేరుగా పరిశీలించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటారని కలెక్టర్ తెలిపారు. శ్రీశైలం నియోజకవర్గ పరిధిలోని శ్రీశైల మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి విజ్ఞప్తి చేశారు.

## దేవస్థానం వైద్యశాలలో రక్తదాన శిబిరం30



**శ్రీశైలం మల్ల జూలై 30 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానం వైద్యశాలలో రక్తదాన శిబిరం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కర్నూలు ప్రభుత్వ జనరల్ వైద్యశాల మరియు శ్రీస్వామి వివేకానంద యూత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిర కార్యక్రమాన్ని ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్‌నాయుడు ప్రారంభించారు.ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్‌నాయుడు మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ జనరల్ వైద్యశాల మరియు శ్రీస్వామి వివేకానంద యూత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిర కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. ఒకరు చేసే రక్తదానం మరొకరికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రక్త దానం చేసిన ప్రతి రక్తపు చుక్క ఎన్నో ప్రాణాలను కాపాడే శక్తిని కలిగి ఉంటుందన్నారు. అలాగే దీర్ఘకాలిక వ్యాధుల చికిత్స పొందేవారికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కాగా ఈ రోజు జరిగిన రక్తదాన శిబిరంలో 115 మందికిపైగా స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఆ తరువాత పండ్లు, పండ్ల రసాలను అందజేశారు. ఆ తరువాత రక్తదానం చేసిన వారికి ధ్రువీకరణ పత్రాలను అందజేయడం జరిగింది. రక్తదాన శిబిర కార్యక్రమానికి సహకరించిన దేవస్థానం అధికారులకు, స్థానిక ప్రజలకు, నిర్వహకులు మైలపల్లి చెన్నకేశవులు,చదువుల శ్రీను కృతజ్ఞతలు తెలిపారు.

## పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీటి విడుదల చేసిన ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి



**ఏలేశ్వరం, జూలై 30 (అఖండ భూమి న్యూస్):** ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా లిఫ్ట్ ఇరిగేషన్ సౌకర్యంతో రైతుల పంట సాగుకు సాగునీటిని విడుదల చేశారు.ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) సాగునీటి విడుదల కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులకు సాగునీటి ఇబ్బందులు తొలగించేందుకు ఎత్తిపోతల పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి తెలిపారు.నీటి వనరులను సద్వినియోగం చేసుకుని రైతులు అధిక దిగుబడులు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుద్ధ సూర్య ప్రకాష్,ఎంపీటీసీ సభ్యులు బుద్ధ సత్యవతి ఈశ్వరరావు, సుంకర సత్యనారాయణ,గ్రామ కూటమి నాయకులు,కాలువ సంఘ సభ్యులు,అధికారులు,రైతులు పాల్గొన్నారు.రైతులు సాగునీటి విడుదలపై హర్షం వ్యక్తం చేశారు.

# శ్రావణమాసం సందర్భంగా స్పర్శదర్శనం మరియు ఆర్జితసేవాటికెట్లజారీలో స్వల్పమార్పులు

ఆగస్టు 13న శ్రావణమాసోత్సవాలు ప్రారంభం

సెప్టెంబరు 12వ తేదీన ముగియనున్న శ్రావణమాసోత్సవాలు

శ్రావణమాసం సందర్భంగా ఆన్‌లైన్ టికెట్ల విధానంలో మార్పులు



**శ్రీశైలం జూలై 30 (అఖండ భూమి న్యూస్):** ఆగస్టు 13 నుంచి సెప్టెంబరు 12 శ్రావణమాసోత్సాలు నిర్వహిస్తున్నట్లు ధర్మకర్తల మండలి అధ్యక్షలు పోతు గుంట రమేష్యుడు మరియు కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ శ్రావణమాసంలో భక్తులరద్దీ అధికంగా ఉంటుందన్నారు. రెండు తెలుగురాష్ట్రాల నుంచేకాకుండా కర్ణాటక, మహారాష్ట్ర, పలు ఉత్తరాది రాష్ట్రాల నుంచి అధికసంఖ్యలో భక్తులు క్షేత్రాన్ని సందర్శిస్తారన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ సామాన్య భక్తుల సౌకర్యార్థం ఆర్జితసేవలు మరియు స్పర్శదర్శనం టికెట్లలో తగు మార్పులు చేయడం జరిగిందన్నారు. భక్తులరద్దీ అధికంగా ఉండే శ్రావణ శుక్ర,శని,ఆది, సోమవారాలలో అనగా మొత్తం 19 రోజుల పాటు అర్జిత అభిషేకములు మరియు అర్జిత కుంకుమార్చనలు నిలుపుదల చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ రద్దీరోజులలో ఒక్క విడతలో అనగా రాత్రి గం. 8.30ల స్లాట్ నందు స్వల్పంగా కేవలం 250 స్పర్శదర్శనం టికెట్లు మాత్రమే అందుబాటులో వుంచడం జరిగిందన్నారు. మిగిలిన రోజులలో యథావిధిగా రోజుకు మూడు నిర్దిష్ట సమయాలలో అనగా ఉదయం గం. 7.30లకు మ. గం. 12.30లకు మరియు రాత్రి గం. 9.00ల స్లాట్లలో శ్రీస్వామి స్పర్శదర్శనం టికెట్లను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. రద్దీ తక్కువగా ఉండే రోజులలో ఆర్జిత అభిషేకం, ఆర్జిత కుంకుమార్చన టికెట్లను యథావిధిగా పొందవచ్చునని అన్నారు. భక్తులు ఆయా టికెట్లను సులభంగా పొందేందుకు వీలుగా 80శాతం టికెట్లను మనమిత్ర వాట్సప్ ద్వారా పొందే సదుపాయం కల్పించబడిందన్నారు. అదేవిధంగా దేవస్థానం వెబ్‌సైట్ ద్వారా మిగిలిన 20 శాతం టికెట్లను భక్తులు పొందవచ్చునని వారు తెలిపారు. పై పరిమితులకు లోబడి మనమిత్ర వాట్సప్ మరియు దేవస్థానం వెబ్‌సైట్ ద్వారా యథావిధిగా టిక్కెట్లను పొందడంలో ఎటువంటి అంతరాయడం లేదన్నారు. సాంకేతిక సమస్యలు ఉన్నట్లు వచ్చిన వార్తలలో ఎటువంటి వాస్తవము లేదన్నారు. కావున స్పర్శదర్శనం మరియు ఆర్జితసేవాటికెట్లు పొందగోరే భక్తులు మనమిత్ర వాట్సప్ / ఆన్‌లైన్ ద్వారా టికెట్లను ముందస్తుగానే పొంది తదనుగుణంగా తమ యాత్రను రూపొందించుకోవాలన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతుల దృష్టి సారించాలి.ఏవో సుధామాధురి.



**కిర్లంపూడి, జూలై 30 (అఖండ భూమి న్యూస్):** ప్రకృతి వ్యవసాయంపై రైతులు దృష్టి సారించాలని మండల వ్యవసాయ శాఖ అధికారిణి నాగం సుధామాధురి పిలుపునిచ్చారు.ఆత్మ శిక్షణా కార్యక్రమం రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా కిర్లంపూడి మండలం ముక్కొల్లు గ్రామ రైతులకు ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ విభాగం అధికారి శేషుబాబు వివిధ రకాల కాషాయల తయారీ గురించి అలాగే ప్రకృతి వ్యవసాయం చేయడం వలన కలిగే ప్రయోజనాల గురుంచి వివరించారు.ఏవో సుధామాధురి మాట్లాడుతూ ప్రస్తుతం ప్రకృతి వ్యవసాయ సాగు విస్తీర్ణంను పెంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ప్రతీ ఒక్క రైతు ఎంతో కొంత విస్తీర్ణంలో ప్రకృతి వ్యవసాయం చేయాలని రైతులకు తెలియజేశారు.రైతులకు బీజామృతం,ద్రవ జీవామృతం తయారీ విధానం రైతులకు ప్రయోగాత్మకం వివరించారు.ఈ కార్యక్రమంలో ఎఈఓ సీతారామమూర్తి,విఎఎ దుర్గాదేవి పలువురు రైతులు పాల్గొన్నారు.

## శాకాంబరి అలంకరణతో ఆధ్యాత్మిక శోభతో ప్రత్తిపాడు వేగులమ్మ ఆలయం.

కాయగూరలతో ప్రత్యేక అలంకరణ..

మహిళా భక్తుల చీరసారెల సమర్పణతో ప్రత్యేక పూజలు



**ప్రత్తిపాడు, జూలై 30 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు గ్రామదేవత శ్రీ వేగులమ్మ అమ్మవారు గురువారం శాకాంబరి దేవి అలంకారంలో భక్తులకు దివ్య దర్శనం ఇచ్చారు.ఆషాఢ మాసోత్సవాల సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు వైభవంగా జరిగాయి.పచ్చని కాయగూరలు,ఆకుకూరలతో అమ్మవారిని అత్యంత సుందరంగా అలంకరించగా,ఆ దివ్యరూపాన్ని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు.శాకాంబరి అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.గ్రామానికి చెందిన మహిళా భక్తులు సంప్రదాయబద్ధంగా అమ్మవారికి చీరసారెలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పసుపు,కుంకుమ,పూలతో అమ్మవారిని పూజించి గ్రామ ప్రజల సుఖశాంతులు,ఆయురారోగ్యాలు,పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని వేడుకున్నారు.ఆలయ ప్రాంగణం భక్తుల రాకతో సందడిగా మారింది.భక్తి శ్రద్ధలతో నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వెలుగుల నాని,గ్రామ పెద్దలు అంబటి బుజ్జి,గోపిశెట్టి శ్రీను,ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ ప్రముఖులు,మహిళా భక్తులు పాల్గొన్నారు.ఆషాఢ మాసోత్సవాల్లో భాగంగా నిర్వహించిన శాకాంబరి అలంకరణ ప్రత్తిపాడులో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది.

## కోట అభివృద్ధికి ఎమ్మెల్యే పాశం సునీల్ కృషి అభినందనీయం

రూ.12 లక్షలతో ఎన్‌సీఎల్ నగర్ కల్వర్టు నిర్మాణం శరవేగం -- షేక్ జలీల్ అహ్మద్



**నెల్లూరు జిల్లా, కోట మండలం, కోట, జూలై 30 (అఖండ భూమి న్యూస్):** గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ చొరవతో కోట మండలంలో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని తెలుగుదేశం పార్టీ తిరుపతి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జలీల్ అహ్మద్ తెలిపారు. గురువారం కోట పట్టణంలోని ఎన్‌సీఎల్ నగర్ వద్ద నిర్మాణంలో ఉన్న కల్వర్టు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కోట పట్టణ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కల్వర్టు సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగానే వెంటనే స్పందించి, ఆర్ అండ్ బీ శాఖ ద్వారా రూ.12 లక్షల నిధులు మంజూరు చేయించారని చెప్పారు. ఆ నిధులతో కల్వర్టు నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని, పనులు పూర్తయిన తర్వాత ప్రజలకు సురక్షితమైన రాకపోకలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. దాదాపు ఐదు దశాబ్దాల క్రితం నిర్మించిన పాత కల్వర్టు శిథిలావస్థకు చేరుకోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రజల సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించి వెంటనే నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే పాశం సునీల్ ప్రజాహిత దృక్పథానికి ఇదే నిదర్శనమని కొనియాడారు. కోట మండల అభివృద్ధిపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించడంతో రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిట్-3 ఎంపీటీసీ షేక్ జలీల్ అహ్మద్, నాయబ్ రసూల్, ఇరిగేషన్ శాఖ అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ములగపూడి ఆలయంలో హుండీ చోరీ



**రౌతులపూడి జూలై 30 (అఖండ భూమి న్యూస్):** రౌతులపూడి మండల ములగపూడిలోని కృష్ణుడి ఆలయంలో చోరీకి పాల్పడ్డారు గుర్తుతెలియని వ్యక్తులు ఆలయ తలుపులు తాళాలు పగలగొట్టి లోపల ఉన్న నగదు హుండీని వెతికెళ్లారు ఉదయం పూజా కార్యక్రమాలు కోసం వచ్చిన స్థానికులు తలుపులు తెరిచి ఉండటాన్ని చూసి హుండీ మాయమావడాన్ని గుర్తించి ఆలయ నిరహక్కులు పోలీసులు సమాచారం అందజేశారు పోలీసులు క్లూస్ టీమ్ తో పరిశీలించి కేసు నమోదు చేసుకుని సీసీ ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు చేపట్టారు

## "రోజూ 2 కి.మీ నడుస్తున్నాను సార్... సైకిల్ ఇప్పించండి" అన్న చిన్నారి మాటకు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కాకినాడ జిల్లా, జగ్గంపేట, జూలై 30 (అఖండ భూమి న్యూస్):** ల చిన్న కష్టం కూడా పెద్దగా చూసే సంస్కారం ఉండాలంటే ఇదే ఉదాహరణ. జగ్గంపేట మండలం మల్లిసాల గ్రామంలో అదనపు తరగతుల ప్రారంభోత్సవానికి వెళ్లిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముందు 10వ తరగతి విద్యార్థిని దొడ్డ సత్య నిలబడింది. "సార్ నేను రోజూ 2 కిలోమీటర్లు నడుచుకుంటూ స్కూల్ కి వస్తున్నాను. చదువుకు ఇబ్బంది అవుతోంది. నాకు సైకిల్ ఇప్పించండి" అని ఆమె చేసిన వినంబర వినతి ఎమ్మెల్యేను కదిలించింది. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా సైకిల్ విద్యార్థినికి ఇచ్చే విధంగా ఏర్పాటు చేశారు. మాట ఇచ్చిన 24 గంటల్లోనే మాట నిలబెట్టుకున్నారు. గురువారం రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ చేతుల మీదుగా దొడ్డ సత్యకు సైకిల్ అందజేశారు. "బాగా చదువుకో. నీ కలను సాకారం చేసుకో. నీ చదువుకు ప్రభుత్వం అండగా ఉంటుంది" అని ఆమెను నవీన్ అభినందించారు. చిన్న వినతిని కూడా పెద్దగా తీసుకుని వెంటనే పరిష్కరించిన ఎమ్మెల్యే చర్యపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ పైడిపాల సూరిబాబు, సొసైటీ చైర్మన్ బుర్రి సత్తిబాబు, పాండ్రంగి రాంబాబు, రేఖ బుల్లి రాజు, ముంద్రు ఎర్రబాబు, అడబాల రామాంజనేయులు, సియాధుల పెద్దకాపు, కానవరెడ్డి రామకృష్ణ, జొన్నాడ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఏ మల్లవరం జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు భూసారా పై అవగాహన కార్యక్రమం





**రౌతులపూడి జూలై 30 (అఖండ భూమి న్యూస్):** రౌతులపూడి మండల ఏ మల్లవరం పరిధిలో ఉన్న ఆంధ్రప్రదేశ్ సాంఘిక గురుకుల మరియు జూనియర్ కాలేజ్ వద్ద ఈరోజు వ్యవసాయ శాఖ మరియు ఆత్మ సారధ్యంలో స్కూల్లో పిల్లలకి మట్టి నమూనా పరీక్షలు మరియు దాని యొక్క ఆవశ్యకత అదేవిధంగా మట్టి నమూనాలు ఏ విధంగా సేకరించాలి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో సోయిల్ రెస్టింగ్ లాబరేటరీ ఏవో గారు ( కె విజయకుమార్) ఏఈఓ (మౌళి ప్రసాద్ ), బిటిఎం ( బాబురావు ), విఏఏ ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది..

## తిమ్మాపురం కడప రాజు పల్లి గ్రామాలలో పంట బీమా అవగాహన కల్పించిన ఏవో జోహార్ లాల్ నాయక్





**మార్కాపురం జిల్లా పెద్ద దోర్నాల జూలై 30 (అఖండ భూమి న్యూస్):** దోర్నాల మండలం లోని కడపరాజుపల్లి మరియు తిమ్మాపురం గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పంటల భీమా పథకం గురించి అవగాహనా కల్పించడం జరిగింది. పంట సాగు చేసిన రైతులు తప్పనిసరిగా పంటల భీమా పథకం లో నమోదు చేసుకోవాలని తెలిపారు. పంటల భీమా చేసుకోవడానికి అఖరు తేది :31.07.2026,దోర్నాల మండలం లోని రైతులు పత్తి, ఎండు మిరప, కంది పంటలకు భీమా చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో విఏఏ శివ శైలజ, రైతులు పాల్గొన్నారు.

## ఏవి నగరంలో యనమల సత్యనారాయ సంస్మరణ సభ





**తుని జూలై 30 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా తుని మండలం ఏవీ నగరం గ్రామ మాజీ సర్పంచ్ యనమల సత్యనారాయణ ఇటీవల మృతి చెందడంతో గురువారం గ్రామంలో ఆయన సంస్మరణ సభ ఏర్పాటు చేశారు. మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, తుని నియోజకవర్గ ఎమ్మెల్యే యనమల దివ్య, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, టీడీపీ సీనియర్ నేత యనమల రాజేష్ తదితరులు సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రామ అభివృద్ధికి సత్యనారాయణ చేసిన సేవలను కొనియాడారు..

## బూత్ స్థాయి నుంచే బిజెపిపార్టీని బలోపేతం చేయాలి
## జాతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా





**ఆత్మకూర్, శ్రీశైలం జూలై 30 (అఖండ భూమి న్యూస్):** ఆత్మకూర్ రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని బూత్ స్థాయి నుంచే పార్టీని మరింత బలోపేతం చేయాలని భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానాషబానా పిలుపునిచ్చారు. ఆత్మకూర్ బూత్ స్థాయి కార్యకర్తల సంస్థాగత సమావేశం ఆత్మకూరులో ఏర్పాటు చేశారు నియోజకవర్గ తొలి బూత్ లెవల్ . ఈ సమావే వేషం మొమిన్ షబానా అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా షబానా మాట్లాడుతూ ప్రతి కార్యకర్త బూత్ స్థాయిలో బిజెపి పార్టీని పటిష్టం చేయడంతో పాటు ఇంటింటికీ వెళ్లి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు సరైన అవగాహన కల్పించి, వాటి ద్వారా లబ్ధి పొందేలా కృషి చేయాలని కోరారు. ఆయుష్మాన్ భారత్, ఉజ్వల, పీఎం కిసాన్, పీఎం అవాన్ యోజన వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకుల కు జాతీయ కార్యవర్గ సభ్యురాలుమోమిన్ షబానా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బూత్ స్థాయి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## గుర్తుతెలియని వ్యక్తి మృతి



**గోకవరం జూలై 30 (అఖండ భూమి న్యూస్):** గోకవరం పోలీస్ స్టేషన్ పరిదిలోని 27-07-2026 సాయంత్రం 7.30 గంటల సమయంలో, గోకవరం గ్రామం మరియు మండలం పరిధిలోని చీ౹-516జు జాతీయ రహదారిపై ధరణి ఫంక్షన్ హాల్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సుమారు 50 సంవత్సరాల వయస్సు గల కింద ఫోటో లో ఉన్న గుర్తుతెలియని వ్యక్తి. మృతి చెందాడు.సదరు మృతదేహం రాజమండ్రి ++౹ లోని ఉంది అని ఎస్సై పవన్ కుమార్ తెలిపారు మృతుడి వివరాలు తెలిసిన వారు లేదా అతని బంధువులు ఎవరైనా ఉంటే వెంటనే గోకవరం పోలీస్ స్టేషన్‌ను సంప్రదించవలసిందిగా విజ్ఞప్తి. చేశారు.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్
SI Gokavaram 9440904830
CI KoruKonda 9440904829

## తిరుమల వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న జగ్గంపేట జనసేన ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్



**జూలై 30 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్ ఈ రోజు తిరుమలలో వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో శ్రీ వేంకటేశ్వర స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో ఉండాలని, రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమం లో సూరంపాలెం బాలు, పాలెం బాబీ, ఇనగంటి ఓంకార్, వెన్నపు శివ, తదితరులు ఉన్నారు.

## కొత్తపాలెంలో టీడీపీ ప్రచారానికి అపూర్వ స్పందన

నాలుగో రోజు ఇంటింటి ప్రచారంలో ప్రజలతో మమేకమైన నెల్లూరు మోహన్ రెడ్డి

ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ అభివృద్ధి పాలనకు గ్రామస్తుల ప్రశంసలు



**నెల్లూరు జిల్లా, కోట మండలం, కొత్తపాలెం, జూలై 30 (అఖండ భూమి న్యూస్):** కోట మండలం కొత్తపాలెం గ్రామంలోని శివాలయం వీధిలో టీడీపీ నాయకుడు నెల్లూరు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటింటి తెలుగుదేశం పార్టీ ప్రచార కార్యక్రమం నాలుగో రోజుకు చేరుకుని ప్రజల నుంచి విశేష ఆదరణ పొందింది. ప్రతి ఇంటిని సందర్శిస్తూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించగా గ్రామస్తులు ఆత్మీయంగా స్వాగతం పలుకుతూ తమ పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ నాయకత్వంలో కొత్తపాలెం గ్రామం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందన్నారు. రహదారులు, తాగునీటి సదుపాయాలు, మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నారని కొనియాడారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఆయన చిత్తశుద్ధి స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామ ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్న టీడీపీ నాయకుడు నెల్లూరు మోహన్ రెడ్డి సేవలను గ్రామస్తులు ప్రత్యేకంగా ప్రశంసించారు. ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్‌కు బలమైన సహచరుడిగా పనిచేస్తూ గ్రామాభివృద్ధికి సమన్వయంతో కృషి చేస్తున్నారని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని తెలిపారు. ప్రచార కార్యక్రమంలో టీడీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు రానున్న రోజుల్లో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలపై నెల్లూరు మోహన్ రెడ్డి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మహిళలు, యువత, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని టీడీపీ నాయకత్వానికి మద్దతు ప్రకటించడంతో నాలుగో రోజు ఇంటింటి ప్రచార కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.

## జమ్మాదేవిపేటలో ఉచిత వైద్య శిబిరం నిర్వహణ

-గ్రామస్తులకు ఆరోగ్య పరీక్షలు, ఉచిత మందుల పంపిణీ చేసిన ప్రభుత్వ వైద్య బృందం

-వర్షాకాల సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ శ్యాం కుమార్ సూచన



**గొలుగొండ జూలై 30 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలం పప్పుశెట్టిపాలెం పంచాయతీ శివారు గ్రామమైన జమ్మాదేవిపేటలో గొలుగొండ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ శ్యాం కుమార్ నాయకత్వంలో నిర్వహించిన ఈ శిబిరంలో గ్రామస్తులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్యాం కుమార్ మాట్లాడుతూ, వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, జ్వరం, దగ్గు, జలుబు వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, నిల్వ నీరు లేకుండా చూడడం, తాగునీటిని మరిగించి తాగడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు, ఎంపీడీవో యు.వి. శ్రీనివాసరావు, వెలుగు ఏపీఎం కరుణానిధి, మాజీ సర్పంచ్ బెల్లపు కొండలరావు, గుడివాడ మురళి, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామస్తులు అభినందిస్తూ, ఇలాంటి ఆరోగ్య శిబిరాలను తరచూ నిర్వహించాలని కోరారు.

# మేఘాద్రిగడ్డ అంబేద్కర్ గురుకుల విద్యార్థులను తిరిగి యథాస్థానానికి చేర్చాలి: డీఆర్వోకు వినతిపత్రం

-ఎల్ఐసీ కూడలి వద్ద దళిత సంఘాల నిరసన

--ఐఐటీ, జేఈఈ, నీట్ కోచింగ్‌కు మద్దతు, కానీ గురుకుల పాఠశాలను మూసివేయొద్దని విజ్ఞప్తి




**విశాఖపట్నం జూలై 30 (అఖండ భూమి న్యూస్):** మేఘాద్రిగడ్డ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల నుండి విద్యార్థులను ఇతర గురుకుల పాఠశాలలకు తరలించిన నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకుని, యథాస్థితికి పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ ఇండియా మిషన్ (ఏఐఎం), స్వేరోస్, హాస్టల్ పేరెంట్స్ సంఘం ఆధ్వర్యంలో గురువారం విశాఖపట్నం ఎల్ఐసీ కూడలి వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎం రాష్ట్ర సోషల్ మీడియా వర్కింగ్ ప్రెసిడెంట్ జల్లి రిజశేఖర్, జిల్లా అధికార ప్రతినిధి రావాడ ప్రకాష్, స్వేరోస్ నాయకులు మాట్లాడుతూ, గత 30 సంవత్సరాలుగా మేఘాద్రిగడ్డలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ ఎందరో విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చిందని తెలిపారు. విశాఖపట్నం నగర పరిధిలో ఉండడం వల్ల పేద విద్యార్థులకు ఈ పాఠశాల ఎంతో అందుబాటులో ఉండేదని, వేలాది మంది విద్యార్థులు ఇక్కడ చదువుకుని జీవితంలో స్థిరపడ్డారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇటీవల ఈ పాఠశాల ప్రాంగణాన్ని ఐఐటీ--జేఈఈ మెయిన్స్, నీట్ కోచింగ్ కేంద్రంగా వినియోగించనున్నట్లు ప్రకటించి, అక్కడ చదువుతున్న విద్యార్థులను ఇతర గురుకుల పాఠశాలలకు తరలించడం వల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. ఐఐటీ, జేఈఈ, నీట్ కోచింగ్ అందించడాన్ని స్వాగతిస్తున్నప్పటికీ, అందుకోసం ఇప్పటికే విజయవంతంగా కొనసాగుతున్న గురుకుల పాఠశాలను నిర్వీర్యం చేయకుండా, ప్రత్యేకంగా కొత్త భవనం లేదా ప్రత్యేక విద్యాసంస్థను ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డీఆర్వోకు వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల నుండి తరలించిన విద్యార్థులను తిరిగి అదే పాఠశాలలో చేర్పించాలని, కో-ఎడ్యుకేషన్ విధానాన్ని అమలు చేయవద్దని, పేద విద్యార్థుల విద్యకు ఎలాంటి ఆటంకం కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో కొమ్మాది గురుకుల పాఠశాలలో అమలు చేసిన కో-ఎడ్యుకేషన్ విధానాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకున్న విషయాన్ని కూడా గుర్తు చేశారు. పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మేఘాద్రిగడ్డ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలను యథావిధిగా కొనసాగించి, తరలించిన విద్యార్థులను తిరిగి అదే పాఠశాలలో చేర్పించాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఆంధ్రప్రదేశ్ గురుకులాల పూర్వ విద్యార్థుల సంఘం (స్వేరోస్ ), అంబేద్కర్ ఇండియా మిషన్ (ఏయిమ్), ఆంధ్రప్రదేశ్ పాఠశాలల పేరెంట్స్ అసోసియేషన్, దళిత హక్కుల సంక్షేమ సంఘం, వివిధ విద్యార్థి సంఘాలు, బహుజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ తొలి వారంలో జాతికి అంకితం చేసే దిశగా వెలిగొండ ప్రాజెక్టు పనుల్లో వేగం. డాక్టర్ వేలూరి రామచంద్రారెడ్డి




**మార్కాపురం జిల్లా పెద్ద దోర్నాల జూలై 30 (అఖండ భూమి న్యూస్):** అనేక దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులు తుది దశకు చేరుకోవడం శుభ పరిణామమని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అన్నారు . గురువారం వెలిగొండ ప్రాజెక్టు పర్యటనలో భాగంగా ఆయన టన్నెల్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రాజెక్టులో జరుగుతున్న పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకుని, టన్నెల్, అప్రోచ్ కెనాల్స్, రిజర్వాయర్ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ ప్రాజెక్టు లక్షలాది మంది రైతుల చిరకాల కల అని అన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే 4.50 లక్షల ఎకరాల నీరు, దాదాపు 20 లక్షల మంది ప్రజలకు త్రాగు నీరు అందడంతో పాటు మార్కాపురం జిల్లా సస్యశ్యామలం అవుతుందని అన్నారు. ప్రస్తుతం మొదటి టన్నెల్‌లో డిస్‌ప్యాచ్ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని, అవి పూర్తయిన వెంటనే నీటి ప్రవాహానికి మార్గం సుగమం అవుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించినట్లుగా సెప్టెంబర్ తొలి వారంలో ప్రాజెక్టును జాతికి అంకితం చేసే లక్ష్యంతో ప్రభుత్వం అన్ని పనులను వేగవంతం చేసిందన్నారు. ప్రాజెక్టుకు అనుబంధంగా అప్రోచ్ కెనాల్స్ నిర్మాణం, రిజర్వాయర్‌లో నీటి నిల్వకు అవసరమైన ఏర్పాట్లు, మిగిలిన సివిల్ పనులు కూడా సమాంతరంగా కొనసాగుతున్నాయని చెప్పారు. ఇటీవల నిర్వాసితులకు రూ.300 కోట్ల పరిహారం విడుదల చేయడం ద్వారా వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు. పునరావాసం, పునర్నిర్మాణ కార్యక్రమాలకు కూడా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం టన్నెల్ బోరింగ్ మెషీన్‌ను పూర్తిగా బయటకు తీసుకురాకుండానే, నిర్వాసితులకు పూర్తి స్థాయిలో పరిహారం, పునరావాసం కల్పించకుండానే ప్రాజెక్టును జాతికి అంకితం చేసినట్లు ప్రకటించడం ప్రజలను తప్పుదోవ పట్టించే చర్య అని విమర్శించారు. ప్రాజెక్టు పూర్తికాకముందే రాజకీయ ప్రచారం కోసం ప్రారంభోత్సవం చేయడం వల్ల రైతులకు ఎలాంటి ప్రయోజనం కలగలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేసి, నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో ఎదురైన సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తూ, పనులు నిరంతరాయంగా సాగేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా వెలిగొండ ప్రాజెక్టుకు అవసరమైన అనుమతులను సకాలంలో మంజూరు చేయడంతో పాటు ఆర్థిక సహాయాన్ని అందించడం ద్వారా పనులు వేగవంతం కావడానికి సహకరించిందన్నారు. కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో వెలిగొండ ప్రాజెక్టు త్వరలోనే పూర్తై రైతుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతుందనే విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత కరవుతో ఇబ్బందులు పడుతున్న ఈ ప్రాంతాలకు శాశ్వత సాగునీటి భద్రత లభిస్తుందని, వ్యవసాయ ఉత్పత్తి పెరిగి రైతుల ఆదాయం మెరుగుపడుతుందని బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.

# పి నాయకంపల్లి లో ఇంటింటికి తెలుగుదేశం - రచ్చబండలో ప్రజా సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ




**బికాకినాడ జిల్లా గండేపల్లి జూలై 30 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో "సంక్షేమం - అభివృద్ధి - నమ్మకం" అనే నినాదంతో గండేపల్లి మండలం కే. నాయకంపల్లి గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. గ్రామ టిడిపి అధ్యక్షులు ఉండవల్లి చందు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇంటింటికి తిరుగుతూ అభివృద్ధి కరపత్రాలు పంచుతూ ప్రజలకు రెండేళ్ల అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించారు. అనంతరం రచ్చబండ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి వచ్చిన సమస్యలు విని వెంటనే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

**కే. నాయకంపల్లి గ్రామంలో సంక్షేమ లబ్ధిదారుల వివరాలు:**

| పథకం పేరు | లబ్ధిదారుల సంఖ్య | |
|---|---|---|
| సుమారు మొత్తం తల్లికి వందనం | 431 | ?64,65,000 |
| నెలకుఎన్టీఆర్ భరోసా పింఛన్లు | 478 | ?21,28,000 |
| ఆటో డ్రైవర్ సేవలో | 9 | ?1,35,000 |
| అన్నదాత సుఖీభవ | 1887 | మంది |

రైతులకు?3,77,40,000 లబ్ధి చేకూరింది అన్నారు.

ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని అన్నారు. పవన్ కళ్యాణ్ ప్రజా సమస్యలపై చూపిస్తున్న చిత్తశుద్ధి వల్లే ఈరోజు ప్రతి గ్రామానికి నిధులు వస్తున్నాయని చెప్పారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచితే చంద్రబాబు వచ్చాక ప్రతి పైసా ప్రజల అభివృద్ధికి ఖర్చు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి కన్నబాబు, రాష్ట్ర డైరెక్టర్లు, పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, భూపాలపట్నం ప్రసాద్ ఉమ్మడి జిల్లా మీడియా కోఆర్డినేటర్ ఉండవల్లి వీర్రాజు, పాలకుర్తి ఆదినారాయణ, ఉండవల్లి చందు పాలకుర్తి లక్ష్మీపతిరావు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

# 200 ఎకరాలు అప్పగించండి 2000 కోట్ల ప్రాజెక్టులు తీసుకువస్తా. ఎమ్మెల్యే యరపతినేని



**మాచవరం జూలై 30 (అఖండ భూమి న్యూస్):** దాచేపల్లిలో ఆక్రమణలు తొలగించి 200 ఎకరాల భూములు అప్పగించండి 2000 కోట్ల ప్రాజెక్టులు తీసుకువచ్చే బాధ్యత నేను తీసుకుంటానని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. దాచేపల్లిలో రెవెన్యూ అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ ప్రాంతానికి రావాల్సిన ప్రాజెక్టులు రాయలసీమ ఉత్తరాంధ్రకు వెళు _న్నాయని కానీ ఈ మండలంలో ప్రభుత్వ భూమి ఎక్కువగా ఉందని దాని ఆక్రమణలు తొలగించి అప్పగిస్తే ప్రాజెక్టులు తీసుకువచ్చి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు ఈ ప్రాంతంలో హైవే ఉంది రైలు మార్గం పక్కనే కృష్ణా నది మైనింగ్ ఉన్నాయన్నారు గత ప్రభుత్వ హయాంలో ఒకరి భూములు ఒకరికి దొంగ పాసుపుస్తకాలు పుట్టించి అక్రమంగా బ్యాంకులో డబ్బులు కూడా తీసుకున్నారు అలాగే అక్రమ మైనింగ్ లు కూడా నిర్వహించారని ఎమ్మెల్యే అన్నారు మీరు చేసిన అక్రమ మైనింగ్ వల్ల ఐదుగురు చిన్నారులు మృత్యువాత పడ్డారన్నారు ఏకంగా తంగిటలో ప్రభుత్వ పాఠశాలల భూమిని కూడా ఆక్రమించుకొని పాసుపుస్తకాలు పుట్టించుకున్న ఘనత వైసీపీ నాయకులు అన్నారు ఈ గురజాల నియోజకవర్గ అభివృద్ధికి తాను ఎంత కృషి చేస్తున్నారని కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని ఆయన అన్నారు రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీని ప్రారంభించామని ఇప్పటికే వంద ఎంబిబిఎస్ సీట్లు కేటాయించారని మరికొన్ని కేటాయిస్తారు అన్నారు. ఈ ప్రాంతంలో భూ సమస్యలు ఎక్కువగా ఉండటం వలనే నియోజకవర్గంలో ప్రతి మండల హెడ్ క్వార్టర్ లో ఈ రెవిన్యూ అధికారులతో సమావేశం ఏర్పాటుచేసి నేరుగా రైతులు నువ్వు యజమానులు వారి సమస్యలను ఈ సమావేశం దృష్టికి తీసుకురావడం వారి సమస్యలను కూడా అర్జీ రూపాలు తీసుకొని త్వరితగతిన పరిష్కరిస్తున్నామన్నారు త్వరలోనే పిడుగురాళ్ల మాచవరం మండలాల్లో కూడా ఈ రెవెన్యూ సమీక్ష సమావేశం నిర్వహించి ప్రజల సమస్యలను రైతుల సమస్యలను తెలుసుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో గురజాల ఆర్డీవో మురళీకృష్ణ మరియు తాసిల్దార్ మున్సిపల్ అధికారులు ఎంపీడీవో వివిధ శాఖల అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు

## సెల్‌ఫోన్ డ్రైవింగ్‌పై ట్రాఫిక్ పోలీసుల అవగాహన

--హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే ప్రమాదాలు తప్పవని హెచ్చరిక



**కాకినాడ, జూలై 30 (అఖండ భూమి న్యూస్):** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కాకినాడ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ ఎం కిషోర్ కుమార్ (అడ్మిన్) పర్యవేక్షణలో సినిమా హాల్ రోడ్‌లో వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం,ట్రిపుల్ రైడింగ్,హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వల్లే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని పోలీసులు వివరించారు.అతివేగంగా వాహనాలు నడపడం,బైక్ స్టంట్లు చేయడం,మైనర్లు వాహనాలు నడపడం ప్రమాదాలకు కారణమవుతున్నాయని హెచ్చరించారు.మార్పిడి చేసిన సైలెన్సర్ల వినియోగం వల్ల శబ్ద కాలుష్యంతో పాటు వినికిడి సామర్థ్యంపై ప్రభావం పడుతుందని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.రోడ్డు దాటే సమయంలో జాగ్రత్తలు పాటించాలని, ట్రాఫిక్ సిగ్నల్స్, జీబ్రా లైన్ల వినియోగంపై అవగాహన కల్పించారు.రోడ్డు ప్రమాద బాధితులకు సకాలంలో సహాయం చేసే వారికి గుడ్ సమరిటన్ పథకం కింద రూ.25 వేల నగదు ప్రోత్సాహకం అందజేస్తారని తెలిపారు.ప్రమాద బాధితులకు రూ.1.50 లక్షల వరకు నగదు రహిత ఉచిత వైద్యం అందుతుందని, ప్రమాదం జరిగిన తేదీ నుంచి ఏడు రోజుల వరకు ఈ సదుపాయం వర్తిస్తుందని వివరించారు.ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పోలీసులు సూచించారు.కార్యక్రమంలో ట్రాఫిక్-1 సీఐ ఎన్ రమేష్‌తో పాటు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## కృష్ణదేవిపేటలో మిత్రుడి జ్ఞాపకార్థం నిరుపేదలకు అన్నదాన సేవ


దివంగత పైల అప్పలనాయుడిని స్మరించుకున్న 1994--95 పదో తరగతి మిత్రులు



**గొలుగొండ జూలై 30 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలం కృష్ణదేవిపేట గ్రామానికి చెందిన దివంగత పైల అప్పలనాయుడు గత ఏడాది అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన జ్ఞాపకార్థం 1994--95 విద్యాసంవత్సరం పదో తరగతి సహపాఠులు గురువారం సత్యసాయి సేవా కమిటీ ఆధ్వర్యంలో వృద్ధులు, నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చిన్ననాటి మిత్రుడిని స్మరించుకుంటూ ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టిన వారు, సమాజానికి సేవ చేయడం ద్వారా ఆయన జ్ఞాపకాన్ని చిరస్థాయిగా నిలబెట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు మిత్రులు, సత్యసాయి సేవా కమిటీ సభ్యులు పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నెయ్యితో ఇలా ఫేస్ ప్యాక్ ట్రై చేయండి బంగారు వర్ణంలో మెరిసిపోవడం పక్కా






ఆహారంలో నూనె కంటే నెయ్యి ఎల్లప్పుడూ మంచిదని పోషకాహార నిపుణులు చెబుతుంటారు. ఎందుకంటే ఆయుర్వేదంలో కూడా నెయ్యి మంచి ఆరోగ్యకరమైన పదార్ధం పిలుస్తారు. నెయ్యి తీసుకోవడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. నెయ్యితో ఆరోగ్యం మాత్రమే కాదు, ఆరోగ్యకరమైన, ప్రకాశించే, మచ్చలేని చర్మాన్ని అందించడంలో కూడా సహాయపడుతుంది. నెయ్యిలో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు అలాగే విటమిన్లు %ూ, ఇ, జు, ఖ ఉంటాయి. నెయ్యిని ఆహారంలో భాగంగా మాత్రమే కాకుండా.. చర్మానికి అప్లై చేయటం వల్ల కూడా మీరు ఊహించని లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం... ఇంట్లో ఉండే సాధారణ పదార్థలను నెయ్యితో కలిపి ఫేస్ ప్యాక్‌గా ఉపయోగించుకోవచ్చు. దీనిలో శనగపిండి, నెయ్యి ఫేస్ ప్యాక్ మీ చర్మాన్ని మృదువుగా, తాజాగా మార్చేస్తుంది. రెండు చెంచాల శనగపిండిని రెండు చెంచాల నెయ్యితో కలిపి పేస్ట్ తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని మీ ముఖంపై అప్లై చేసి దాదాపు 30 నిమిషాలు అలాగే ఉంచండి. దీని తరువాత చేతులతో స్మూత్‌గా మసాజ్ చేసుకోవాలి. అరగంట ఆరిన తరువాత ముఖాన్ని శుభ్రమైన నీటితో కడగాలి. క్రమంగా మీ ముఖంలో యవ్వనపు కాంతి పెరుగుతుంది. ఇంట్లో ఉండే సాధారణ పదార్థలను నెయ్యితో కలిపి ఫేస్ ప్యాక్‌గా ఉపయోగించుకోవచ్చు. దీనిలో శనగపిండి, నెయ్యి ఫేస్ ప్యాక్ మీ చర్మాన్ని మృదువుగా, తాజాగా మార్చేస్తుంది. రెండు చెంచాల శనగపిండిని రెండు చెంచాల నెయ్యితో కలిపి పేస్ట్ తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని మీ ముఖంపై అప్లై చేసి దాదాపు 30 నిమిషాలు అలాగే ఉంచండి. దీని తరువాత చేతులతో స్మూత్‌గా మసాజ్ చేసుకోవాలి. అరగంట ఆరిన తరువాత ముఖాన్ని శుభ్రమైన నీటితో కడగాలి. క్రమంగా మీ ముఖంలో యవ్వనపు కాంతి పెరుగుతుంది.

1 / 5

నెయ్యి ఉపయోగించి ఫేస్ ప్యాక్ తయారు చేయడం చాలా సులభం. దీనికి మన ఇంట్లో ఉండే పదార్థాలు చాలు. దీనికోసం ఒక గిన్నెలో 2 చెంచాల నెయ్యి, అర చెంచా తేనె కలుపుకోవాలి. ఈ పేస్ట్‌లో చిటికెడు పసుపు కలిపి, ముఖానికి అప్లై చేయండి. ఓ అరగంట బాగా ఆరనివ్వాలి ఆ తర్వాత ఫేస్ వాష్ చేయండి. నెయ్యి ఉపయోగించి ఫేస్ ప్యాక్ తయారు చేయడం చాలా సులభం. దీనికి మన ఇంట్లో ఉండే పదార్థాలు చాలు. దీనికోసం ఒక గిన్నెలో 2 చెంచాల నెయ్యి, అర చెంచా తేనె కలుపుకోవాలి. ఈ పేస్ట్‌లో చిటికెడు పసుపు కలిపి, ముఖానికి అప్లై చేయండి. ఓ అరగంట బాగా ఆరనివ్వాలి ఆ తర్వాత ఫేస్ వాష్ చేయండి.



2 / 5

మెరిసే, మచ్చలేని చర్మాన్ని పొందడానికి మీరు మీ ముఖానికి పాలతో నెయ్యిని కలిపి అప్లై చేసుకోవచ్చు. దీని కోసం అర టీస్పూన్ నెయ్యి, కొద్దిగా పచ్చి పాలు, 2 టీస్పూన్ల శనగపిండి కలిపి మందపాటి పేస్ట్‌ను తయారు చేసుకోవాలి. మీ ముఖం, మెడకు పూర్తిగా అప్లై చేసుకోవాలి. 15 నిమిషాలు అలాగే ఉంచండి. అది ఆరిన తర్వాత మసాజ్ చేసి చల్లటి నీటితో మీ ముఖాన్ని కడగాలి. మీ ముఖంలోని మచ్చలను తొలగించడానికి, ఈ ప్యాక్‌ను వారానికి 1-2 సార్లు అప్లై చేయండి. మెరిసే, మచ్చలేని చర్మాన్ని పొందడానికి మీరు మీ ముఖానికి పాలతో నెయ్యిని కలిపి అప్లై చేసుకోవచ్చు. దీని కోసం అర టీస్పూన్ నెయ్యి, కొద్దిగా పచ్చి పాలు, 2 టీస్పూన్ల శనగపిండి కలిపి మందపాటి పేస్ట్‌ను తయారు చేసుకోవాలి. మీ ముఖం, మెడకు పూర్తిగా అప్లై చేసుకోవాలి. 15 నిమిషాలు అలాగే ఉంచండి. అది ఆరిన తర్వాత మసాజ్ చేసి చల్లటి నీటితో మీ ముఖాన్ని కడగాలి. మీ ముఖంలోని మచ్చలను తొలగించడానికి, ఈ ప్యాక్‌ను వారానికి 1-2 సార్లు అప్లై చేయండి.

3 / 5

ముఖంలో ట్యాన్ పూర్తిగా తొలగించి మెరిసే చర్మాన్ని పొందడానికి, నెయ్యి, పసుపు కలిపి ఫేస్ ప్యాక్ తయారు చేసుకోవచ్చు. నెయ్యి, పసుపు కలిపిన మిశ్రమాన్ని ముఖానికి చక్కటి ప్యాక్‌లా అప్లై చేసుకోవాలి. దాదాపు 15 నిమిషాల పాటు పూర్తిగా ఆరనివ్వండి. తర్వాత చల్లటి నీటితో ముఖాన్ని కడగాలి. ముఖంలో ట్యాన్ పూర్తిగా తొలగించి మెరిసే చర్మాన్ని పొందడానికి, నెయ్యి, పసుపు కలిపి ఫేస్ ప్యాక్ తయారు చేసుకోవచ్చు. నెయ్యి, పసుపు కలిపిన మిశ్రమాన్ని ముఖానికి చక్కటి ప్యాక్‌లా అప్లై చేసుకోవాలి. దాదాపు 15 నిమిషాల పాటు పూర్తిగా ఆరనివ్వండి. తర్వాత చల్లటి నీటితో ముఖాన్ని కడగాలి.

4 / 5

ముఖం మీద మొటిమలు, నల్లటి వలయాలు ఉంటే.. ప్రతిరోజూ నెయ్యితో మీ ముఖాన్ని మసాజ్ చేయడం ప్రారంభించండి. నెయ్యి ఒక సహజ యాంటీఆక్సిడెంట్, ఇది చర్మ సమస్యలను మూలం నుండి తొలగిస్తుంది. కళ్ళ కింద నల్లటి వలయాలు, నల్లటి మచ్చలను తగ్గించడంలో సహాయపడుతుంది. నెయ్యితో తయారు చేసుకునే ఈ ఫేస్ ప్యాక్‌ను వారానికి రెండుసార్లు ఉపయోగించవచ్చు. ఈ ఫేస్ ప్యాక్ ను మీ ముఖం మీద ఉపయోగించేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రధానంగా ఈ సమయంలో మీ కళ్ల ప్రాంతంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ముఖం మీద మొటిమలు, నల్లటి వలయాలు ఉంటే.. ప్రతిరోజూ నెయ్యితో మీ ముఖాన్ని మసాజ్ చేయడం ప్రారంభించండి. నెయ్యి ఒక సహజ యాంటీఆక్సిడెంట్, ఇది చర్మ సమస్యలను మూలం నుండి తొలగిస్తుంది. కళ్ళ కింద నల్లటి వలయాలు, నల్లటి మచ్చలను తగ్గించడంలో సహాయపడుతుంది. నెయ్యితో తయారు చేసుకునే ఈ ఫేస్ ప్యాక్‌ను వారానికి రెండుసార్లు ఉపయోగించవచ్చు. ఈ ఫేస్ ప్యాక్ ను మీ ముఖం మీద ఉపయోగించేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రధానంగా ఈ సమయంలో మీ కళ్ల ప్రాంతంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

## ప్రొటీన్ బార్లు ఆరోగ్యానికి మంచివేనా..

# వీటి వల్ల కలిగే బెనిఫిట్స్.. సైడ్ ఎఫెక్ట్స్ గురించి తెలుసా?



ఒకప్పుడు కుటుంబ సభ్యులతో కలిసి, ప్రశాంతంగా భోజన బల్లపై కూర్చుని అల్పాహారాన్ని ఆస్వాదించే సంప్రదాయం ఉండేది. కానీ, నేటి జీవితంలో వేగం పెరగడంతో అల్పాహారం యొక్క నిర్వచనమే మారిపోయింది. ప్రస్తుతం చాలా మందికి ఉదయం ఈమెయిల్స్ చూస్తూనే ఓ టోస్ట్‌ను త్వరగా తినేయడం, లేదా ఒక చెంచా సీరియల్‌ను మింగేయడం మామూలైపోయింది. మరికొందరు అయితే, అల్పాహారాన్ని పూర్తిగా దాటవేస్తున్నారు. ప్రొటీన్ బార్లు ఆరోగ్యానికి మంచివేనా.. వీటి వల్ల కలిగే బెనిఫిట్స్.. సైడ్ ఎఫెక్ట్స్ గురించి తెలుసా?నేటి ఆధునిక జీవనశైలిలో ఉరుకుల పరుగుల మధ్య బ్రేక్‌ఫాస్ట్ త్వరగా ముగించడం సాధారణమైపోయింది. సమయంతో పరుగులు తీస్తున్న మనకు, ప్రోటీన్ బార్‌లు ఎంతో సౌకర్యవంతమైన ఎంపికగా మారాయి. మరి, ఇవి నిజంగా ఆరోగ్యకరమైనవేనా? ఇవి పోషకాహార లోపాలకు దారి తీయగలవా? నిపుణులు ఏమంటున్నారో తెలుసుకుందాం..

### ప్రొటీన్ బార్ల ప్రాబల్యం ఆరోగ్య ప్రదాతలా?

ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపే యువతలో ప్రోటీన్ బార్‌లు ఇప్పుడు ఒక ప్రముఖ అల్పాహార ఎంపికగా నిలుస్తున్నాయి. సౌకర్యవంతంగా ఉండటంలో వీటికి తిరుగులేదు. డ్రైవింగ్ చేస్తున్నప్పుడు, మెట్రోలో లేదా క్యాబ్‌లో వెళ్తున్నప్పుడు, ప్రోటీన్ బార్ తినడం సులభమైన ఎంపిక. దీనికి తోడు, "ఆరోగ్యకరమైనది" అనే భావనతో, అల్పాహారంగా 10-15 గ్రాముల ప్రోటీన్‌ను తీసుకున్నామనే సంతృప్తి లభిస్తుంది.

### ప్రోటీన్ బార్‌లు: అథ్లెట్ల నుంచి సామాన్యుల వరకు

గతంలో, ప్రోటీన్ బార్‌లు లేదా హై-ప్రోటీన్ స్నాక్ బార్‌లు అథ్లెట్లను లక్ష్యంగా చేసుకుని తయారు చేయబడ్డాయి. సుమారు 1980ల సమయంలో, ఇవి కండరాలను బలోపేతం చేయడానికి, ముఖ్యంగా వ్యాయామం తర్వాత, త్వరిత, సులభమైన ప్రోటీన్ బూస్ట్‌లను అందించాయి. కాలక్రమేణా, 20వ శతాబ్దం చివరలో, అవి విస్తృత ఫిట్‌నెస్ మార్కెట్‌లో స్థానం సంపాదించుకున్నాయి. పెరుగుతున్న ఫిట్‌నెస్ పోకడలు, సోషల్ మీడియా వాటి విస్తృత వినియోగానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి. అయితే, ఉదయాన్నే భోజనం వండుకోవడానికి సమయం లేని నేటి తొందరపాటు జీవనశైలిలో, ఈ బార్‌లు ఆఫీసు బ్యాగుల్లోకి దూసుకుపోయాయి. కానీ, ప్రోటీన్ బార్‌లు మీ అల్పాహారాన్ని భర్తీ చేయగలవా? నిపుణులు దీన్ని 'ఘోరమైన ఆలోచన'గా పరిగణిస్తున్నారు. ప్రోటీన్ బార్‌లు, ప్రోటీన్ పౌడర్ల మాదిరిగానే, సప్లిమెంట్ (అనుబంధ ఆహారం) కేటగిరీ కిందకు వస్తాయి.

### ప్రోటీన్ బార్‌లను ఎంత మోతాదులో తీసుకోవాలి?

కొన్ని ప్రోటీన్ బార్‌లలో 10 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది, అయితే 20 గ్రాముల ప్రోటీన్, 10 గ్రాముల ఫైబర్, చక్కెర లేని, మరియు జీర్ణ సమస్యలను కలిగించని స్వీటెనర్లు లేని బార్‌ను ఎంచుకోవాలని సిఫార్సు చేయబడింది. రోజుకు ఒకటి లేదా రెండు ప్రోటీన్ బార్‌లను అనుబంధంగా, రోజంతా సమతుల్య ఆహారంతో పాటు తీసుకోవడం ఆమోదయోగ్యంగా పరిగణించబడుతుంది.

### లాభాలు:

క్రీడాకారులకు, ముఖ్యంగా వ్యాయామం ముందు, తరువాత తక్షణ ప్రోటీన్, శక్తి అవసరాలను తీర్చడానికి ప్రోటీన్ బార్‌లు సహాయపడతాయి. ఇవి కండరాల పెరుగుదల, మరమ్మతుకు మద్దతు ఇస్తాయి. త్వరిత పోషకాహార అవసరాలకు ఇవి మంచి ఎంపిక కాగలవు. ప్రోటీన్ బార్‌లు రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నిర్వహించడానికి, సంతృప్తికరమైన అనుభూతిని అందించడానికి సహాయపడతాయి. విటమిన్లు, ఖనిజాలు కలిపిన ఫోర్టిఫైడ్ ప్రోటీన్ బార్‌లలో అదనపు ప్రయోజనాలు ఉంటాయి.

### నష్టాలు:


ప్రోటీన్ బార్‌లలో తరచుగా అధిక కొవ్వు, చక్కెర, కృత్రిమ స్వీటెనర్లు ఉంటాయి. ఇవి అధికంగా ప్రాసెస్ చేయబడినవి. ఇవి పూర్తిగా సమతుల్యమైన భోజనం కాదు, దీర్ఘకాలికంగా భోజన ప్రత్యామ్నాయంగా ఉపయోగించకూడదు. అధిక ప్రోటీన్ తీసుకోవడం వల్ల కండరాలు ఎక్కువగా అభివృద్ధి చెందవు. బదులుగా, ఇది కాలేయం, మూత్రపిండాలపై ఒత్తిడిని కలిగించవచ్చు, నిర్జలీకరణ ప్రమాదాన్ని పెంచుతుంది. పిల్లలకు వీటిని రికమెండ్ చేయరు.

# భారత్‌కు కొత్త సవాల్.. పిల్లల్లో చాపకింద నీరులా ఆ వ్యాధి.. నగరాల్లోని చిన్నారులపైనే పంజా

ప్రపంచవ్యాప్తంగా దాదాపు 1.2 మిలియన్ల మంది (0-19 ఏళ్లలోపు) టైప్ 1 మధుమేహంతో సతమతమవుతుండగా, ఇందులో భారత్ వాటా గణనీయంగా ఉంది. దేశంలో ఈ పరిస్థితి ఆందోళనకరంగా మారుతోంది. చిన్నపిల్లల్లో టైప్ 1 మధుమేహం కేసుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ, దీనిపై అవగాహన, అందుబాటులో ఉన్న వనరులు ఇప్పటికీ పరిమితంగానే ఉన్నాయి. టైప్ 1 మధుమేహం అనేది ఒక స్వయం ప్రతిరక్షక వ్యాధి. దీనిలో ప్యాంక్రియాస్ చాలా తక్కువ లేదా అసలు ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయదు. ఇది టైప్ 2 మధుమేహంలా జీవనశైలి కారకాలతో ముడిపడి ఉండదు. తరచుగా పిల్లలు, టీనేజర్స్‌లో ఇది బయటపడుతుంది. అంతర్జాతీయ డయాబెటిస్ ఫెడరేషన్ (ఐడీఎఫ్) ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 0-19 సంవత్సరాల వయస్సు గల దాదాపు 1.2 మిలియన్ల మంది దీని బారిన పడ్డారు. ఇందులో భారతదేశం గణనీయమైన వాటాను కలిగి ఉంది. భారతదేశంలో సుమారు లక్ష మందికి పైగా పిల్లలు టైప్ 1 మధుమేహంతో జీవిస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో దీని ప్రాబల్యం గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణాల్లో ఎక్కువగా ఉన్నట్లు అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఉదాహరణకు, హర్యానాలోని కర్నాల్‌లో, పట్టణ ప్రాంతాల్లో ప్రతి లక్ష మందికి 26.6 మందికి ఈ వ్యాధి ఉండగా, గ్రామీణ ప్రాంతాల్లో ఇది 4.27 మందిగా ఉంది.

### లక్షణాలు ఇలా ఉంటున్నాయి..

ముంబైకి చెందిన 16 ఏళ్ల విద్యార్థి ఆరవ్ మెహతా మాట్లాడుతూ, టైప్ 1 మధుమేహంతో జీవించడం అనేది ఎప్పుడూ సిద్ధంగా ఉండటమే అని తెలిపారు. "నా ఫోన్ మాదిరిగానే నా ఇన్సులిన్ కిట్‌ను కూడా ఎప్పుడూ నా వెంట తీసుకెళ్తాను. ఇది నా జీవితంలో ఒక భాగమైపోయింది" అని ఆరవ్ పేర్కొన్నారు. అహ్మదాబాద్‌లోని బీజే మెడికల్ కాలేజ్ అధ్యయనం ప్రకారం, టైప్ 1 మధుమేహం ఉన్న పిల్లల్లో 81.4% కేసులలో అధిక మూత్రవిసర్జన (పాలియూరియా), అధిక దాహం (పాలిడిప్సియా) లక్షణాలు కనిపించాయి. "టైప్ 1 మధుమేహం యొక్క ప్రారంభ నిర్ధారణ ప్రాణాలను కాపాడుతుంది. వివరించలేని బరువు తగ్గడం లేదా అధిక దాహం వంటి సంకేతాలను తల్లిదండ్రులు ఎప్పుడూ విస్మరించకూడదు" అని డయాబెటాలజిస్ట్ డాక్టర్ సమీర్ మల్హోత్రా అన్నారు.



### చికిత్స, క్యూర్ ఎలా ఉంటుంది..

ప్రతిరోజూ అనేక ఇంజెక్షన్లు తీసుకోవడం లేదా ఇన్సులిన్ పంపులను ఉపయోగించడం. సరైన స్థాయిలను నిర్వహించడానికి క్రమం తప్పకుండా రక్తంలో చక్కెర స్థాయిలను తనిఖీ చేసుకోవడం. కార్బోహైడ్రేట్లు నియంత్రించబడిన సమతుల్య భోజనం తీసుకోవడం. ఇన్సులిన్ సున్నితత్వాన్ని మెరుగుపరచడానికి క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వంటివి చేయాలి.

### భారత్ ఎదుర్కొంటున్న సవాళ్లు

పిల్లలకు మధుమేహం వస్తుందని చాలా మందికి తెలియదు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, ఇన్సులిన్, పర్యవేక్షణ పరికరాలు, శిక్షణ పొందిన ఆరోగ్య నిపుణుల అందుబాటు సరిగా లేదు. జీవితకాల ఇన్సులిన్ థెరపీ, పర్యవేక్షణ ఖర్చు చాలా కుటుంబాలకు భరించలేని భారంగా మారుతోంది. పిల్లలు సామాజిక వివక్షను ఎదుర్కొని, భావోద్వేగ, మానసిక ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉంది.

పరిష్కార మార్గాలు

టైప్ 1 మధుమేహం లక్షణాలు, దానిని ఎలా నిర్వహించాలో ప్రజలకు అర్థం చేసుకోవడానికి అవగాహన ప్రచారాలు సహాయపడతాయి. దేశవ్యాప్తంగా ఆరోగ్య సేవలను మెరుగుపరచాలి, తద్వారా ఇన్సులిన్, రక్తంలో చక్కెర పర్యవేక్షణ సాధనాలు సులభంగా అందుబాటులో ఉంటాయి. పిల్లలలో మధుమేహాన్ని త్వరగా గుర్తించి, చికిత్స చేయడానికి వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి. కుటుంబాలకు అవసరమైన సహాయం లభించేలా చూసుకోవడానికి జాతీయ ఆరోగ్య కార్యక్రమాలలో టైప్ 1 మధుమేహాన్ని చేర్చాలని నిపుణులు సూచిస్తున్నారు.

# విటమిన్ బి 12 లోపంతో బాధపడుతున్నారా ఈ ఒక్క వస్తువును పెరుగుతో కలిపి తినండి..



మన ఆరోగ్యానికి విటమిన్లు, మినరల్స్ అవసరం తప్పనిసరి. విటమిన్ల లోపం కారణంగా తీవ్ర అనారోగ్యాల బారినపడాల్సి వస్తుంది. శరీరానికి అత్యంత అవసరమైన సూక్ష్మ పోషకాల్లో విటమిన్ బి12 ఒకటి. విటమిన్ బి 12 మన శరీరానికి చాలా ముఖ్యమైనది. ఇది నీటిలో కరిగే విటమిన్. రక్తహీనత నుంచి మతిమరుపు వరకు.. నరాల బలహీనత నుంచి డిప్రెషన్ వరకు ఎన్నో రకాలుగా ఇది మనల్ని ప్రభావితం చేస్తుంది. మన శరీరంలో విటమిన్ బి 12 తగినంత లేకపోతే అనేక సమస్యలు ఎదుర్కొవాల్సి వస్తుంది. ముఖ్యంగా అరికాళ్లు, అరచేతుల తిమ్మిర్లు ఎక్కువగా వస్తుంటాయి. అయితే, దీనిని భర్తీ చేసేందుకు తగిన ఆహారాన్ని తీసుకోవచ్చు. అయితే దీన్ని పెంచుకోవడానికి ఆహారంలో ఏయే అంశాలు చేర్చుకోవాలో చాలా మందికి తెలియదు. కాబట్టి, అందుకు అవసరమైన ఆహారాలేంటో తప్పనిసరిగా తెలుసుకోవాల్సి ఉంటుంది. పెరుగులో కొంత మొత్తంలో విటమిన్ బి 12 ఉంటుంది. కానీ మీరు దానికి పోషక ఈస్ట్ జోడించినప్పుడు, ఇందులోని బి 12 మరింత ఎక్కువ అవుతుంది. ముఖ్యంగా శాకాహారులకు ఇది ఎంతో మేలు చేస్తుంది. పోషక ఈస్ట్ అనేది ప్రత్యేక ఆహార-గ్రేడ్ ఈస్ట్ నుండి తయారైన పసుపురంగు పొడి. దీనికి కృత్రిమంగా విటమిన్ బి12 కలుపుతారు. ఇది జున్ను వలె రుచిగా ఉంటుంది. మరియు మార్కెట్లో సులభంగా లభిస్తుంది. మీరు 1 కప్పు పెరుగులో 1 టీస్పూన్ పోషక ఈస్ట్ తీసుకోవచ్చు. దీన్ని బ్రేక్ ఫాస్ట్ లేదా లంచ్ తో తీసుకోవచ్చు. రుచిని పెంచడానికి మీరు కొద్దిగా నల్ల ఉప్పు లేదా కాల్చిన జీలకర్రను జోడించవచ్చు. రోజూ పెరుగులో 1-2 టీస్పూన్ల న్యూట్రీషియన్ ఈస్ట్ కలిపి తీసుకుంటే సరిపోతుంది. ఇది మీ రోజువారీ విటమిన్ బి 12 అవసరాన్ని చాలావరకు నెరవేరుస్తుంది.

**బహిరంగంగా ధూమపానం చేస్తే రూ.13,000 ఫైన్ కట్టాల్సిందే...!**

మేకప్ లేకుండా చూసుడు కష్టమే..! ఎయిర్‌పోర్టులో మహిళకు వింత అనుభవం


అలాంటి మెసేజ్‌లతో జర భద్రం..! హైదరాబాద్ జలమండలి అలెర్ట్..

అమెరికా స్పెల్లింగ్ బీ పోటీల్లో భారత సంతతి బాలుడి ఘన విజయం..

అయితే, ఇది ప్రత్యేకించి మీరు మాంసం, చేపలు తినకపోతే. ఈ మిశ్రమం విటమిన్ బి 12 లోపాన్ని తొలగిస్తుంది. ఇది అలసట, బలహీనత మరియు మతిమరుపు వంటి సమస్యలను తగ్గిస్తుంది. పెరుగు ప్రోబయోటిక్ కాబట్టి ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మీకు ఈస్ట్ అలెర్జీ ఉంటే లేదా మీరు ఏదైనా ప్రత్యేక మందులు తీసుకుంటుంటే, వైద్యుడిని అడిగిన తర్వాత మాత్రమే తీసుకోండి. పెరుగులో లాక్టోస్ ఉంటుంది, కాబట్టి లాక్టోస్ అసహనం ఉన్నవారు జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రతిరోజూ పెరుగు మరియు పోషక విలువలు తీసుకోవడం ద్వారా, మీ శరీరంలో విటమిన్ బి 12 స్థాయి క్రమంగా మెరుగుపడుతుంది. శాకాహారులు బి 12 పొందడానికి ఇది సరళమైన, చౌకైన మరియు ప్రభావవంతమైన మార్గం.

## ఉలవలు తింటే ఇన్ని లాభాలా..?


# ఈ అనారోగ్యాలన్నీ పరార్..!



ఉలవలు జీర్ణ ప్రక్రియను మెరుగుచేస్తాయి. మలబద్ధకం, గ్యాస్ వంటి జీర్ణవ్యవస్థ సమస్యలను నివరిస్తుంది. కిడ్నీల్లో రాళ్ల సమస్యతో బాధపడేవారికి ఉలవలు ఎంతో బాగా ఉపయోగపడతాయి. బరువు తగ్గాలనుకునే వారికి చక్కటి ఔషదంలా ఉపయోగపడతాయి. కఫం సమస్యలు కూడా రావు.దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉలవలు ఆకలిని పెంచుతాయి. పిల్లలకు ఉలవులు పెడితే మంచిది. ఉలవలు ఎంతో ఆరోగ్యకరం. వీటిని క్రమంగా తీసుకోవటం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలుంటాయి. ఉలవల్లో ప్రోటీన్లు, ఐరన్, క్యాల్షియం, ఫాస్ఫరస్, ఫైబర్ అధికంగా ఉంటాయి. వీటిని తీసుకోవటం వల్ల పోషకాహార లోపం సమస్యను అధిగమించవచ్చు. శరీరంలోని చక్కెర స్థాయిలను తగ్గించడంలో ఉలవలు ఎంతో మేలు చేస్తాయి. ఇవి డయాబెటిస్‌ను నియంత్రణలో ఉంచుతాయి. ఉలవలు తీసుకోవడం వల్ల అధిక ఫైబర్ కంటెంట్ లభిస్తుంది. ఫలితంగా మలబద్దకం, గ్యాస్ వంటి సమస్యల నుంచి ఉపశమనం దొరుకుతుంది. మన ఆరోగ్యానికి అవసరమైన అనేక పోషకాలు ఉలవలలో పుష్కలంగా ఉంటాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. వీటిలో ఫైబర్ ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, కాల్షియం, ఐరన్, పాస్ఫరస్, జింక్, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉన్నాయి. దీనిలో యాంటీ-అడిపోజెనిక్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ-హైపర్గ్లైసీమిక్, యాంటీ-హైపర్ కొలెస్ట్రాలెమిక్ లక్షణాలు ఉన్నాయి. చలికాలంలో ఉలువలు తీసుకుంటే%ౌ% శ్వాస సమస్యలు తగ్గుతాయి. కఫం సమస్యలు కూడా రావు.దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉలవలు ఆకలిని పెంచుతాయి. పిల్లలకు ఉలవులు పెడితే మంచిది. ఉలువలను డైట్ లో చేర్చుకోవటం వల్ల మూత్రాశయ సమస్యలు తగ్గుతాయి. నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉలవల్లో కాల్షియం ఎక్కువగా ఉంటుంది. వీటిని డైట్ లో చేర్చుకోవటం వల్ల ఎముకలు బలంగా తయారవుతాయి. ఉలవలు జీర్ణ ప్రక్రియను మెరుగుచేస్తాయి. మలబద్ధకం, గ్యాస్ వంటి జీర్ణవ్యవస్థ సమస్యలను నివరిస్తుంది. కిడ్నీల్లో రాళ్ల సమస్యతో బాధపడేవారికి ఉలవలు ఎంతో బాగా ఉపయోగపడతాయి. బరువు తగ్గాలనుకునే వారికి చక్కటి ఔషదంలా ఉపయోగపడతాయి.

## ఈ రెండు అలవాట్లతో

# శరీరం షెడ్డుకే.. మానకపోతే మరణమే..




సిగరెట్ పొగ అయినా, గుట్కా వ్యసనం అయినా.. ప్రతి రకమైన పొగాకు శరీరానికి విషం కంటే తక్కువేం కాదు.. కానీ ధూమపానం మరింత ప్రమాదకరమా లేదా పొగలేని పొగాకు నమలడం కొంత బెటరేమో.. అనే ప్రశ్న చాలా మంది ప్రజల మనస్సులో తలెత్తుతుంటుంది.. అయితే.. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. రెండు అలవాట్లు ప్రాణాంతకమే.. గరెట్ పొగ అయినా, గుట్కా వ్యసనం అయినా.. ప్రతి రకమైన పొగాకు శరీరానికి విషం కంటే తక్కువేం కాదు.. కానీ ధూమపానం మరింత ప్రమాదకరమా లేదా పొగలేని పొగాకు నమలడం కొంత బెటరేమో.. అనే ప్రశ్న చాలా మంది ప్రజల మనస్సులో తలెత్తుతుంటుంది.. అయితే.. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. రెండు అలవాట్లు ప్రాణాంతకమే.. కానీ వాటి ప్రమాదాలు శరీరానికి వివిధ మార్గాల్లో హాని కలిగిస్తాయి. వివిధ రూపాల్లో దొరుకుతున్న పొగాకు.. శరీరాన్ని ఎలా అనారోగ్యానికి గురి చేస్తుంది..? నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసుకుందాం.. ప్రపంచవ్యాప్తంగా నేడు (మే 31) ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని (%ఔశీతీశ్రీ‌ు చీశీ-ు‌శీఖఎఎశీ ఋుం%) జరుపుకుంటున్నారు. దీని ద్వారా పొగాకు వల్ల కలిగే నష్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తారు. పొగాకు ఆరోగ్యానికి ఎలా ప్రమాదకరం.. అనేది ఈ కథనంలో తెలుసుకోండి.. సిగరెట్లు, బీడీలు, హుక్కా వంటి పొగాకు ఉత్పత్తులలో ఉండే పొగ ఊపిరితిత్తులకు ప్రత్యక్ష నష్టం కలిగిస్తుంది. ఇందులో ఉండే టార్, నికోటిన్ కార్బన్ మోనాక్సైడ్ వంటి విషపూరిత అంశాలు ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు మాత్రమే కాకుండా గుండె జబ్బులు, స్ట్రోక్, వంటి ప్రాణాంతక వ్యాధులకు కూడా కారణమవుతాయి. పొగాకు పొగలో 7,000 కంటే ఎక్కువ రసాయనాలు ఉంటాయి.. వాటిలో చాలా విషపూరితమైనవి.. కనీసం 70 క్యాన్సర్‌కు కారణమవుతాయి.

**పొగాకు పొగ శరీరాన్ని ఎలా ప్రభావితం చేస్తుంది?**

పొగాకు పొగలో ఉండే తారు ఊపిరితిత్తుల పొరను దెబ్బతీస్తుందని, దీని కారణంగా శ్లేష్మం.. ధూళి బయటకు రాలేవని.. ఇన్ఫెక్షన్ ప్రమాదం పెరుగుతుందని ఆంకాలజిస్ట్ డాక్టర్ డాక్టర్ పునీత్ గుప్తా వివరించారు. గుట్కా, పాన్ మసాలా, ఖైనీ వంటి పొగాకు ఉత్పత్తులను నమలడం వల్ల నోరు, నాలుక, గొంతు క్యాన్సర్ వస్తుంది. వాటిలో ఉండే నైట్రోసమైన్‌లు %-% పాలీసైక్లిక్ ఆరోమాటిక్ హైడ్రోకార్బన్‌లు వంటి క్యాన్సర్ కారక అంశాలు ను దెబ్బతీయడం ద్వారా కణాలలో ఉత్పరివర్తనాలకు కారణమవుతాయి. భారతదేశంలో దాదాపు 90 శాతం నోటి క్యాన్సర్ కేసులు పొగలేని పొగాకు వల్ల సంభవిస్తున్నాయి. దీనితో పాటు, ఇది అన్నవాహిక, గొంతు, క్లోమ క్యాన్సర్‌కు కూడా ప్రధాన కారణం.

# ముద్రగడ కుటుంబ సభ్యులను పరామర్శించిన యనమల కృష్ణుడు



**కిర్లంపూడి జూలై 30 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా కిర్లంపూడి లో మాజీ మంత్రి కాపు ఉద్యమ నాయకులు స్వర్గీయ ముద్రగడ పద్మనాభం ఆకస్మిక మరణం పట్ల యనమల కృష్ణుడు తీవ్ర దిగ్భ్రాంతిని, ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ముద్రగడ తనయులు బాలు, గిరి లను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా యనమల కృష్ణుడు మాట్లాడుతూ ముద్రగడ పద్మనాభం లేని లోటు ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలకు తీరనిది అన్నారు ఎలాంటి పదవులు ఆశించకుండా ప్రజల కోసమే సామాజిక న్యాయం కోసం అంకిత భావంతో పనిచేసిన అరుదైన నాయకుడిగా ముద్రగడ నిలిచారని పేర్కొన్నారు

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559